**కాంగ్రెస్ కార్యకర్తలు సింహాలు, సివంగులు**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గురువారం తన 55వ జన్మదినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలను "బబ్బర్ షేర్ (గంభీరమైన సింహాలు), షేర్నీ (ఆడ సింహాలు)" అంటూ వారిలో నూతనోత్సాహం నింపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham


తెలుగు దినపత్రిక

**బ్లాక్ బాక్స్ లు స్వాధీనం**

ఇటీవల ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి చెందిన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్), డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్)లను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం స్పష్టత ఇచ్చింది. ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పింది.

సూర్యాపేట | శుక్రవారం | 20-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:100 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు




- డిగ్రీ ప్రవేశాలకు 'దోస్త్' మూడో విడత గడువు పెంపు
- ఈ నెల 25 వరకు రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లకు అవకాశం
- గురువారం ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి
- విద్యార్థులు, కాలేజీ ప్రిన్సిపల్ల విజ్ఞప్తితో ఈ నిర్ణయం
- మూడు దశలుగా తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ

## రాజీలేని పోరాటం చేస్తాం




- పద్మశ్రీతో తన బాధ్యత పెరిగిందన్న మంద కృష్ణ
- దివ్యాంగులకు అండగా ఉంటానని వెల్లడి
- దివ్యాంగులకు రాజకీయ హక్కులు, తగిన ప్రాతినిధ్యం లభించేంత వరకు తాను ఆత్మబంధువుగా అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తా
- అణగారిన వర్గాల ప్రయోజనాలకు కట్టుబడి ఉంటానన్న మంద కృష్ణ

ఏఐబీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నిపుణులతో

## దర్యాప్తు ముమ్మరం

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన
- అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై కేంద్రం ప్రకటన
- 30 రోజుల్లో ప్రాథమిక, ఏడాదిలో తుది నివేదిక సమర్పణ







హైదరాబాద్ మెట్రో రెండో దశకు

## అనుమతివ్వాలి

మెట్రో ఫేజ్-2 ఇతర శాఖల అనుమతులు ఇప్పించాలని రేవంత్ రెడ్డి అభ్యర్థన

- హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి
- కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి భేటీ
- 76.4 కి.మీ. మేర మెట్రో ఫేజ్-2 ప్రతిపాదన
- రూ.24,269 కోట్ల ప్రాజెక్టు, కేంద్రంతో కలిసి చేపట్టేందుకు రాష్ట్రం సిద్ధం
- సవరించిన డీపీఆర్ సమర్పించామని కేంద్ర మంత్రికి వివరణ

హైదరాబాద్,జూన్19,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం కేంద్ర మంత్రిని కోరారు.వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.




సాక్ష్యాలు క్రియేట్ చేసి మరీ

## తప్పుడు కేసులు

- ఇరికించాలని అనుకుంటే ఎవరినైనా ఇరికించవచ్చు
- చెవిరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నందిగం సురేశ్, వల్లభనేని వంశీ తదితరులపై కేసుల ప్రస్తావన
- ఇట్లాంటి వాటివల్లే నక్సలిజం పుడుతుందంటూ జగన్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి,జూన్19,(నిజం చెపుతాం) తన చుట్టూ ఉన్న నాయకులను తప్పుడు కేసుల్లో ఇరికించి వేధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలను జైలుకు పంపడమే విధిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ తప్పుడు కేసులకు సంబంధించి చంద్రబాబు అనుసరిస్తున్న మోడస్ అపరెండి ఒక్కటే.. చిన్నస్థాయి వ్యక్తులను పట్టుకుని కొట్టి బెదిరించి, ప్రలోభ పెట్టి వాంగ్మూలం తీసుకోవడం, దాని ఆధారంగా నేతలను అరెస్టు చేస్తున్నారని జగన్ ఆరోపించారు.

బెంగళూరు తొక్కిసలాట...డిప్యూటీ సీఎం డీకే

## శివకుమార్ పై ఫిర్యాదు

- బెంగళూరు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాటలో 11 మంది మృతిపై ఫిర్యాదు
- డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్న సామాజిక కార్యకర్త
- సీఎం సిద్ధరామయ్య, హోంమంత్రి పరమేశ్వరపైనా ఆరోపణలు
- నిర్లక్ష్యం వల్లే మరణాలు, కుట్ర జరిగిందని ఫిర్యాదులో ఆరోపణ




కేసీఆర్ దత్తత గ్రామంలో కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మక

## పథకం షురూ..

- వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి
- మొదటి లబ్ధిదారు ఆగవ్వకు ఇంటి పట్టా, లక్ష రూపాయల చెక్కు అందజేత
- పర్యటనలో మంత్రితో పాటు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు
- యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకం అమలు




హైదరాబాద్,జూన్19,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.




నా ఫోన్ ట్యాప్ చేసి నాకే ఆడియో

## వినిపించారు

- రేవంత్ రెడ్డి సీఎం కావడం వల్లే ఈ దారుణాలు బయటకు వచ్చాయి: షర్మిల
- రేవంత్ సీఎం కావడంవల్లే ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్న షర్మిల
- కేసీఆర్ మళ్ళీ గెలిస్తే విషయం బయటపడేది కాదని వ్యాఖ్య

జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో కాలిపోయిన

## నోట్ల కట్టలు నిజమే...

- జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీగా కాలిన నోట్లు లభ్యం
- విషయాన్ని ధృవీకరించిన ముగ్గురు న్యాయమూర్తుల కమిటీ
- స్టోర్‌రూమ్‌పై వర్మ లేదా కుటుంబ సభ్యుల నియంత్రణకు ఆధారాలు
- అలహాబాద్ హైకోర్టు జడ్జిగా ఉన్న వర్మను విధుల నుంచి తప్పించాలని సూచన
- ఈ ఏడాది మార్చిలో వెలుగు చూసిన సంచలన ఘటన




న్యూఢిల్లీ,జూన్19,(నిజం చెపుతాం) ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో కాలిపోయిన కరెన్సీ నోట్లు బయటపడిన ఘటన వాస్తవమేనని సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ తేల్చిచెప్పింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానానికి 60 పేజీల సంచలన నివేదికను సమర్పించింది. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయి, ఎలాంటి విధులు కేటాయించబడని జస్టిస్ వర్మను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కమిటీ బలంగా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు నిజమే:

త్రిసభ్య కమిటీ నిర్ధారణఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని తుగ్లక్ క్రెసెంట్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక బంగళాలోని స్టోర్‌రూమ్‌లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఈ నోట్ల కట్టలు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఆ స్టోర్‌రూమ్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యుల నియంత్రణలోనే ఉండేదని, ఇందుకు తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని కమిటీ స్పష్టం చేసింది. మార్చి 15వ తేదీ తెల్లవారుజామున ప్రమాదంలో దగ్ధమైన నోట్లను అక్కడి నుంచి తొలగించడమే దీనికి ప్రధాన సాక్ష్యమని పేర్కొంది. అంత పెద్ద మొత్తంలో నగదును నివాసంలో ఉంచడం అత్యంత అనుమానాస్పదమని కమిటీ వ్యాఖ్యానించింది.పది రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించిన కమిటీ, వారి వాంగ్మూలాలను వీడియో రికార్డింగ్ చేసింది. "గదిలో నేలపై భారీగా రూ.500 నోట్ల కట్టలు పడి ఉన్నాయి. నా జీవితంలో అంత డబ్బు చూడలేదు" అని ఓ కీలక సాక్షి చెప్పినట్లు తెలిసింది. జస్టిస్ వర్మ కుమార్తె, ఆయన వ్యక్తిగత కార్యదర్శి రాజేందర్ సింగ్‌ను కూడా విచారించారు. కాలిపోయిన నోట్ల వివరాలను అగ్నిమాపక సిబ్బంది నమోదు చేయకుండా రాజేందర్ సింగ్ అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ ఘటన వెలుగు చూసిన తర్వాత, మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి, ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించలేదు. తాజాగా కమిటీ నివేదికతో ఈ వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది

# రేవంత్ రెడ్డి సీఎం కావడం వల్లే ఈ దారుణాలు బయటకు వచ్చాయి: షర్మిల

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వల్లే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసిందని ఆమె అన్నారు. ఒకవేళ గత ఎన్నికల్లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే, ఈ విషయం బయటకు వచ్చేది కాదని ఆమె అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడలేదని షర్మిల స్పష్టం చేశారు. గతంలో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేసి, ఆ ఆడియోను తనకే వినిపించారని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో ఒకవైపు జగన్, మరోవైపు కేసీఆర్ ముఖ్యమంత్రులుగా ఉన్నందున తాను ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నానని తెలిపారు. అప్పటికే తనను రాజకీయంగా అణచివేసే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, పోలీసు వ్యవస్థ మొత్తం వారి చేతుల్లోనే ఉండటం వల్ల తాను ఫోన్ ట్యాపింగ్‌పై పోరాటం చేసినా రెండు రాష్ట్రాల్లో కూడా దర్యాప్తు జరిగేది కాదని షర్మిల పేర్కొన్నారు

# సాక్ష్యాలు క్రియేట్ చేసి మరీ తప్పుడు కేసులు: జగన్

ప్రభుత్వం తమ పార్టీ నాయకులను అరెస్టు చేయడానికి, వారిపై పెట్టిన కేసులకు బలం చేకూర్చడానికి సాక్ష్యాలను సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. ఇలా సాక్ష్యాలు క్రియేట్ చేసి, తప్పుడు కేసులు పెట్టాలనుకుంటే ఎవరిపైనైనా కేసులు పెట్టవచ్చని జగన్ చెప్పారు. అయితే, ఇది దుర్మార్గమని, వ్యవస్థను భ్రష్టు పట్టించడమేనని అన్నారు. ఇలాంటి పనుల వల్లే నక్సలిజం పుట్టుకొస్తుందని జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నాయకులు, దళిత నేతలు, లాయర్లను కూటమి ప్రభుత్వం వేధిస్తోందని జగన్ మండిపడ్డారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నందిగం సురేశ్, వల్లభనేని వంశీ తదితరులపై ఇప్పటికే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆరోపించారు. మచ్చలేని ఆఫీసర్లు ఓఎస్డీ కృష్ణమోహన్, ధనుంజయ్ రెడ్డిలనూ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ చెప్పారు.వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని, రామచంద్రారెడ్డిని ఎప్పుడెప్పుడు అరెస్టు చేయాలా అని చూస్తున్నారని తెలిపారు. ఎప్పుడో కాలేజీ రోజుల్లో రామచంద్రారెడ్డి కొట్టాడనే కోపం చంద్రబాబులో ఇంకా ఉందని, ఆ కోపంతోనే రామచంద్రారెడ్డిని వేధించేందుకు కుట్రలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డిలతో పాటు వారి కుటుంబాలను కూడా కూటమి ప్రభుత్వం వేధిస్తోందని జగన్ ఆరోపించారు.

# తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ' (దోస్త్) మూడో విడత రిజిస్ట్రేషన్ల గడువును పొడిగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపళ్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండలి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.పొడిగించిన గడువు ప్రకారం, అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ వరకు మూడో విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. అదేవిధంగా, ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు కూడా జూన్ 25వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది.రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను దోస్త్ ద్వారా మూడు విడతలుగా చేపడుతున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంతో, ఇంకా దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు మరో అవకాశం లభించినట్లయింది. గడువు పొడిగింపు నిర్ణయం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేసీఆర్ దత్తత గ్రామంలో కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మక పథకం షురూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామంలో ఈ పథకానికి శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ రోజు ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వాసాలమర్రి గ్రామానికి చేరుకున్నారు. ఆయన వెంట భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య, ఆలేరు శాసనసభ్యుడు అనిల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన మంత్రి, స్థానికులతో ముచ్చటించారు.అనంతరం, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మంత్రి పొంగులేటి అధికారికంగా ప్రారంభించారు. మొదటి లబ్ధిదారుగా ఎంపికైన ఆగవ్వ అనే మహిళకు ఇంటి స్థలం పట్టాతో పాటు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వాసాలమర్రి గ్రామంలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానికులలో హర్షాతిరేకాలు నింపింది. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

# బెంగళూరు తొక్కిసలాట... డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పై ఫిర్యాదు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన సందర్భంగా జూన్ 4న చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన విజయోత్సవాల్లో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ సామాజిక కార్యకర్త టీజే అబ్రహం కబ్బన్ పార్క్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ముఖ్యమంత్రి సిద్దరామయ్యను 13వ నిందితుడిగా, హోంమంత్రి పరమేశ్వరను 14వ నిందితుడిగా అబ్రహం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీష్, డీపీఏఆర్ కార్యదర్శి సత్యవతి, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) సీఈఓ సుబేందు ఘోష్, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ మీనన్ విజయన్ రాజేష్, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తిమ్మయ్య వెంకట వర్ధన తదితరుల పేర్లను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. అప్పటి బెంగళూరు పోలీస్ కమిషనర్ బీ దయానందతో పాటు మరికొందరు సీనియర్ అధికారులను కూడా నిందితులుగా పేర్కొన్నారు.ఈ మరణాలు నిర్లక్ష్యం వల్ల సంభవించాయని, ఇది అనుకోకుండా జరిగిన హత్య కిందకు వస్తుందని, దీని వెనుక క్రియాశీల కుట్ర ఉందని అబ్రహం ఆరోపించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ, "ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదు, ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం సృష్టించిన తొక్కిసలాటలో జరిగిన హత్య. దీనికి ప్రధాన సూత్రధారి డీకే శివకుమార్" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆర్సీబీ జట్టును రూ.8,600 కోట్లకు కొనుగోలు చేసేందుకు డీకే శివకుమార్ చర్చలు జరిపారని, అయితే యాజమాన్యం రూ.17,000 కోట్లు డిమాండ్ చేయడంతో ఒప్పందం కుదరలేదని అబ్రహం ఆరోపించారు. "ఆయన పోస్టర్‌పై ఆర్సీబీ లోగో ఎందుకుంది? ఆయన బ్రాండ్ అంబాసిడరా?" అని ప్రశ్నించారు. తొలుత 2.5 కిలోమీటర్ల ఓపెన్ బస్ విజయోత్సవ ర్యాలీకి ప్రణాళిక ఉండగా, డీకే శివకుమార్ ఒత్తిడితోనే ఆ ర్యాలీని రద్దు చేసి, కార్యక్రమాన్ని స్టేడియం వద్దకు మార్చారని, దీనివల్లే తొక్కిసలాట జరిగిందని ఆరోపించారు. విధానసౌధ, చిన్నస్వామి స్టేడియంలలో జరిగిన కార్యక్రమాలకు ఫైర్, పీడబ్ల్యూడీ, పోలీసుల నుంచి సరైన అనుమతులు తీసుకోలేదని కూడా ఆయన దుయ్యబట్టారు. ఈ ఘటనపై న్యాయపోరాటం కొనసాగిస్తామని, దోషులకు శిక్ష పడే వరకు విశ్రమించబోమని అబ్రహం స్పష్టం చేశారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ కు బయలుదేరిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన క్షణాల వ్యవధిలోనే మేఘనీ నగర్‌లోని సివిల్ హాస్పిటల్ క్యాంపస్‌పై కుప్పకూలింది. ఈ దురదృష్టకర ఘటనలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే.ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) నేతృత్వంలో సమగ్ర విచారణ జరుగుతోందని పౌర విమానయాన శాఖ తెలిపింది. యూఎన్ ఐసీఏఓ (అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ) నిబంధనలకు అనుగుణంగా ఈ దర్యాప్తు సాగుతోంది. ఇందులో అమెరికా, యూకే దేశాలకు చెందిన నిపుణులతో పాటు బోయింగ్, జనరల్ ఎలక్ట్రిక్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు, భారతీయ నియంత్రణ సంస్థల అధికారులు పాలుపంచుకుంటున్నారు.విమానంలో ఇంజన్ వైఫల్యం, ఫ్లాప్‌లు, లాండింగ్ గియర్ సమస్యలు, ఎలక్ట్రానిక్ లోపాలు, ఇంధన కాలుష్యం వంటి అనేక అంశాలపై దర్యాప్తు బృందం దృష్టి సారించింది. ఘటనా స్థలంలో లభ్యమైన విమాన శకలాలు, సీసీటీవీ ఫుటేజీ, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, పైలట్ల శిక్షణ రికార్డులు, విమానం బరువు, ఇంజన్ థరస్ట్, ఏసీఏఆర్ఎస్ (ఎయిర్‌క్రాఫ్ట్ కమ్యూనికేషన్స్ అడ్రసింగ్ అండ్ రిపోర్టింగ్ సిస్టమ్) డేటాను క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. ఐసీఏఓ మార్గదర్శకాల ప్రకారం, ప్రాథమిక నివేదికను 30 రోజుల్లోగా, పూర్తిస్థాయి నివేదికను 12 నెలల్లోగా సమర్పించాల్సి ఉంటుంది. బ్లాక్‌బాక్స్ డీకోడింగ్‌కు సంబంధించిన నిర్ణయాన్ని సాంకేతిక ఆధారాల మేరకే ఏఏఐబీ తీసుకుంటుందని, మీడియాలో వస్తున్న ఊహాగానాలను నమ్మవద్దని పౌర విమానయాన శాఖ స్పష్టం చేసింది.మరోవైపు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా చర్యలు చేపట్టింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8, 787-9 రకం విమానాల్లో 34 విమానాలకు గాను ఇప్పటికే 24 విమానాల్లో తనిఖీలు పూర్తి చేసినట్లు డీజీసీఏ తెలిపింది. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు ఎటువంటి తీవ్రమైన లోపాలు కనబడలేదని అధికారులు పేర్కొన్నారు.

# రాజీలేని పోరాటం చేస్తాం: మంద కృష్ణ మాదిగ

దివ్యాంగులకు రాజకీయ హక్కులు, తగిన ప్రాతినిధ్యం లభించేంత వరకు తాను ఆత్మబంధువుగా అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలలో దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్‌లు శక్తివంతమైన ఉద్యమాలను నిర్మించి, ఘనమైన చరిత్రను సృష్టించాయని ఆయన గుర్తుచేశారు.హైదరాబాద్ నాగోల్‌లో ఈరోజు ఏర్పాటు చేసిన సన్మాన సభలో మంద కృష్ణ మాదిగ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు లభించిన పద్మశ్రీ పురస్కారంతో సమాజం పట్ల తన బాధ్యతలు మరింతగా పెరిగాయని అన్నారు. సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి హక్కుల కోసం నిరంతరం పనిచేయడానికి ఈ అవార్డు తనకు మరింత స్ఫూర్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. కులం, మతం వంటి భేదాలు చూడకుండా అన్ని వర్గాల ప్రజల మధ్య ఉండే నాయకుడిగా తాను కొనసాగుతానని మంద కృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షత వహించారు. సభలో జాతీయ కోర్ కమిటీ చైర్మన్ గోపాలరావు, వైస్ చైర్మన్ అందె రాంబాబు, వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ, మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్యం చిన్న సుబ్బయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగుల హక్కుల సాధనలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ పోషించిన పాత్రను వక్తలు కొనియాడారు. భవిష్యత్తులో కూడా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దివ్యాంగుల హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతివ్వాలని కేంద్రానికి సీఎం విజ్ఞప్తి

వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలకు అనుగుణంగా 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి కూలంకషంగా వివరించారు. సుమారు రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో ప్రయాణం వేగవంతం కావడమే కాకుండా, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, తద్వారా సుస్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధి శాఖ చేసిన సూచనల మేరకు మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన మార్పులు చేర్పులతో కూడిన సవివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సమర్పించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రెండో దశ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఇతర శాఖల నుంచి కూడా అనుమతులు త్వరితగతిన ఇప్పించాలని ఆయన కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో మెట్రో విస్తరణ ఆవశ్యకత, ప్రయోజనాలపై సమగ్ర చర్చ జరిగినట్లు సమాచారం.

# మహిళలంటే ఎవరికి గౌరవం ఉన్నట్లు.. మాకా లేక చంద్రబాబుకా?: జగన్

ఆంధ్రప్రదేశ్ లో అక్కాచెల్లెమ్మలకు అండగా ఉన్నది, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయాలని తపన పడ్డది తమ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. మహిళలకు సమాన ప్రాధాన్యం దక్కాలని చిత్తశుద్ధితో కృషి చేశామని వివరించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఇందుకోసం ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చి అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని 32 లక్షల నిరుపేద మహిళలకు వారిపేరుతోనే ఇళ్ల పట్టాలను జారీ చేశామని గుర్తుచేశారు. అందులో 22 లక్షల ఇళ్లను సాంక్షన్ చేసి, పది లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చామని వెల్లడించారు. మహిళలంటే గౌరవం ఎవరికి ఉందనేది ఈ చర్యలతో తెలిసిపోతుందని చెప్పారు.మహిళల పట్ల చంద్రబాబుకు నిజంగా గౌరవం ఉందా అని జగన్ ప్రశ్నించారు. నిజంగా మహిళలపై గౌరవం ఉంటే రాష్ట్రంలో అక్కాచెల్లెమ్మలపై దారుణాలు జరుగుతుంటే చర్యలు ఎక్కడ తీసుకున్నారని నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో, మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలో ఉన్న ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై దౌర్జన్యం జరిగిన సంగతి జగన్ గుర్తుచేశారు. గ్రామానికి చెందిన దళిత బాలికపై టీడీపీ నేతలు కొందరు సామూహిక అత్యాచారం చేసి బెదిరించారని చెప్పారు. వారి బెదిరింపులకు భయపడి బాధిత కుటుంబం మౌనాన్ని ఆశ్రయించగా.. బాలిక గర్భందాల్చడంతో విషయం బయటపడిందని గుర్తుచేశారు

# గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తాడు : మంత్రి పొంగులేటి...





తుర్కపల్లి, జూన్ 19(నిజం చెపుతాం) : ఆనాటి సీఎం వాసాలమర్రి దత్తత తీసుకొని గ్రామాన్ని రోల్ మోడల్ గా చేస్తానని మోసం చేశారు అని అదేవిధంగా రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేస్తానని అన్నారని, గ్రామాన్ని అభివృద్ధి చేయనోడు రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల మంజూరి ఉత్తర్వుల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సభ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 227 మంది లబ్ధిదారులకు ప్రొజెటింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాటల మాంత్రికుడు గత సీఎం కేసీఆర్ వాసాలమర్రిని దత్తత తీసుకొని ఆగం చేశారని అన్నారు. ఈనెల ఆరవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వాసాలమర్రి గ్రామ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకురావడంతో గత ప్రభుత్వంలో మాజీ సీఎం వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని ఆగం చేశారని ,ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరడంతో గ్రామంలో ఉన్న లబ్ధిదారులందరికీ, పేదవారికి చిరకాల కోరిక తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి కల నెరవేర్చడం జరిగిందని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన స్కూల్ భవనాలను సిసి రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. ఎంతమంది అర్హులున్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మను చూపించి ఓట్లు వేయించుకొని పేదవాడి కలను బొమ్మలకే పరిమితం చేశారని అన్నారు. చివరికి ఒక చిన్న గ్రామానికి కూడా ఒక ఇల్లు కట్టించలేక పోయాడని అన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 6500 కోట్లు అసలు, మిత్తి కడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, 500 కే సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం, పేదవాడికి సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి విద్యార్థులకు 40% మిస్ చార్జీలు, 200 శాతం కాస్మటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. తెలంగాణ లో 22,500 కోట్ల తో మొదటి విడత నిధులను మంజూరు చేసి 20 లక్షల ఇళ్లను కట్టడమే లక్ష్యమని అన్నారు. 400 నుండి 600 చదరపు గజాల్లో నిర్మించుకోవాలని నాలుగు విడతల్లో ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేకున్న పేదోడి ఇంటి కలను సహకారం చేయాలని ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ధరణి తీసుకువచ్చి రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆగం చేసిందని ప్రజలు ఆగం కావద్దని భూభారతి చట్టంతో అందరికీ పూర్తి భద్రత, న్యాయం 2025 చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని ఇది ఒక అద్భుతమైన చట్టమని మీ సమస్యలను మీ గ్రామానికి వచ్చి పరిష్కరించే చట్టం చుట్టం లాంటిదని అన్నారు. పలు మండలాల్లో, జిల్లాల్లో 1000 మందికి పైగా సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదోడికి అండగా, భరోసాగా ,పక్షపాతి ధోరణితో అన్ని విధాలుగా పాలన చేస్తున్నామని అన్నారు. చెప్పిన మాటలను ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం తప్పులను ఒప్పులుగా సోషల్ మీడియా వాడుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అన్యాయం చేశారని అన్నారు. అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.

### అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...

గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి ఒక్క ఇల్లు నిర్మించలేదని, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు తెలియడంతో పాటు శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం చేశారని, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. వాసాలమర్రిలో ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామానికి కేసీఆర్ చేసిన గాయానికి సీఎం రేవంత్ రెడ్డి మందు పెడుతున్నారని అన్నారు. వాసాలమర్రిని బంగారు వాసాలమర్రిగా చేస్తానని బంగాళాఖాతంలో పడేశారని అన్నారు. మూఢనమ్మకాల పిచ్చోడు చేసిన పనికి గ్రామ అంత బలైపోయిందని అన్నారు. గ్రామంలో అభివృద్ధి తో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని అన్నారు. ఈరోజు లబ్ధిదారులకు ఉత్తర్వుల పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని, నాలుగు నెలల్లో ఇండ్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల మందికి ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని, అందులో 3500 ఇండ్లను ఆలేరు నియోజకవర్గం కేటాయించడం జరిగిందని అన్నారు. వాసాలమర్రి గ్రామానికి 227 ఇండ్లను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను అందరిని గత ముఖ్యమంత్రి ఆగం చేశాడని గ్రామంలో స్కూలు, ఇండ్లను కూలగొట్టి ఫామ్ హౌస్కే పరిమితమైనాడని అన్నారు. యాదగిరిగుట్ట లో రోడ్డు బాధితులకు, ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో వాసాల మరిలో 450 ఏళ్లకు పత్రాలు ఇచ్చారు కానీ ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులు తెస్తే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంధ మల్ల గ్రామంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఐదు సంవత్సరాల్లో ఏ ఊర్లో ఇల్లు లేని వాళ్లు ఉండొద్దని ఇందిరమ్మ పాలన లక్ష్యమని అన్నారు.ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ, చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలన వాసాలమర్రి గ్రామమే నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని అన్నారు. రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని అన్నారు. పది ఏళ్లలో చేయని అభివృద్ధిని 18 నెలల్లో చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక అసూయ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల అయిలయ్య, వాసాలమర్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాట బాబు,అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



### - సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్

తుర్కపల్లి, జూన్ 19(నిజం చెపుతాం) :ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం నాడు మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వా అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.గ్యాస్ సబ్సిడీ,మహిళలకు 2500 ఇస్తానన్నారు ఇప్పటి వరకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజానాట్యమండలి మండల కన్వినింగ్ కమిటీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు హాజరయ్యారు. ప్రజానాట్యమండలి మండల కన్వీనర్ గా మంత్రి నరసింహులు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య,దార్ల దుర్గయ్య,మంత్రి నరసింహ, దొనకొండ రాజు,ఎరుకల అజయ్ కుమార్, జేరిపోతుల కర్ణాకర్,మధు, పాల నరసింహులు, పోతరాజు గణేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



### - దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, జూన్ 19 నిజం చెపుతాంజిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చేలా విద్యార్థులను పాఠశాల దశనుండే విద్యార్థులను మంచి విద్యాబోధనలతో బావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇక్కడ ఉపాధ్యాయుల కృషి దాతల సహకారం అభినందనీయమని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రాజి రెడ్డి అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా గురువారం పాఠశాల ఉపాధ్యాయులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గానుగుబండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రా రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈ పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాల ఎంపిక కావడానికి ఇక్కడ ఉపాధ్యాయుల విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తుంది అంటే ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి స్థానికుల సహాయ సహకారాలు మరవలేని అన్నారు. ఇక్కడి గ్రామీణ పేద బిడ్డలను విజయానికి వైపు నడిపించే స్థాయి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు. తుంగతుర్తి మండలం లో వెంపటి పాఠశాలలు క్రీడల్లో రాణిస్తే తుంగతుర్తి పాఠశాలలు చదువులో రాణించడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల వంట గదినిర్మాణములో తమ వంతు పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంపటి మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్వాల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, సహదేవ్, కొండగడుపుల యాకయ్య, రవికుమార్, రాజన్న, రాజు, నవీన్ ప్రసాద్, రవికుమార్ బాబు, సునీత, ఇంతియాజ్, మధుకర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

హుజూర్ నగర్ జూన్ 19 నిజం చెపుతాం న్యూస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు అధ్యక్షతన ఇందిరా సెంటర్లో ఏ.ఐ.సి.సి మాజీ అధ్యక్షులు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,వార్డు కమిటీ,బూత్ కమిటీ అధ్యక్షులు, అందరూ మిఠాయిలు పంచుకొని సంబరాలతో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో అన్ని మతాలు కులాలు, అన్ని వర్గాలు ప్రేమతో మెలగాలని దేశం ఐక్యంగా ఉండాలని భారతదేశం మొత్తం పాదయాత్రతో భారత జోడో యాత్ర చేసి సామాన్యుల గుండెల్లో నిజమైన హీరోగా ఉన్నాడని. నానమ్మ ఇందిరమ్మ, నాన్న రాజీవ్ గాంధీ ఆశయాలు పుణికి పుచ్చుకొని భవిష్యత్తులో భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ని వారు మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులందరూ కొనియాడినారు

# 4వ మహాసభ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక






మోటకొండూరు: జూన్ 19(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని బుధవారం రోజున సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ కమిటీ ప్రకటన సిపిఐ మోటకొండూరు మండలంలో 4వ మహాసభ జరపడం జరిగింది,మహాసభలో మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 31మంది మండల కౌన్సిల్లు మండల కార్యవర్గ సభ్యులు 9 మంది ఏకగ్రీవంగా గాధగాని మాణిక్యంను మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. వారితో పాటు మండల సహాయ కార్యదర్శిగా ముసుకు పెంటారెడ్డి ఆలేటి బాలరాజు మండల కార్యవర్గ సభ్యులుగా పశువుల నరసింహ బోల శీను పల్లె వెంకన్న మంచాల రాధమ్మ శనిగారం భాగ్యమా బీరకాయల మల్లేష్ ఎన్నుకున్నారు అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్య మాట్లాడుతూ...మండలంలోని ఉన్న ప్రజా సమస్యలపై ప్రజలతో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరు గారంట్లను అమలు చేయాలి గత ప్రభుత్వం ముటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ లు నామమాత్రమే కట్టాయి వాటికి విద్యుత్ సరఫరా లేదు రోడ్డు సౌకర్యం లేదు అదే విధంగా గ్రామాల నుంచిమండల మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు మోటకొండూరు బస్సు స్టాండ్ హ వారంలో మౌలిక సదుపాయాలు లేవు మండల కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం లేవు ప్రజలు ఇబ్బంది పడుతున్నారుఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ద్వారా గతంలో ప్రభుత్వ భూములను కమ్యూనిస్టు పార్టీలు పేదవారికి పంచిన భూములు గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలు సేద్యం చేసుకుంటున్నా భూమికి కూడా పట్టాలు ఇవ్వాలి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజా సమస్యలు ఎలాంటి అవకతవకలు జరిగిన భారత కమ్యూనిస్టు సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోఆందోళన కార్యక్రమం ధర్నాలు రాస్తారోకులు చేస్తామని డిమాండ్ చేశార

# గ్రామాల్లో అమలవుతున్న పథకాలు అన్నీ కేంద్రానివే: పాశం భాస్కర్







యాదగిరిగుట్ట,జూన్19(నిజంచెపుతాం) గ్రామాలు, పట్టణాల్లో అమలవుతున్న పథకాలు అన్ని కేంద్ర ప్రభుత్వాన్నివేఅని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు.గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్,యాదగిరిపల్లి లో బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాశం భాస్కర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను సరిగా అమలు చేయకపోగా కేంద్రం ఇస్తున్న ఇళ్లను మా పథకాలుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.ప్రభుత్వం ఇంతవరకు ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా పెన్షన్ డబ్బులు కూడా ఆలస్యం చేస్తుందని, ప్రతి మహిళకు నెలకి 2500 ఇస్తాం స్కూటీ ఇస్తాం అని అబద్ధపు హామీలు లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైందన్నారు. మోడీ వచ్చిన 11 సంవత్సరాల్లో 80 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఉచిత రేషన్ ఇవ్వడం జరిగిందని 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్గర్ జల్ యోజన ద్వారా నల్ల కలెక్షన్లు ఇచ్చామన్నారు.అమృత్ స్కీమ్ కింద యాదగిరిగుట్ట మున్సిపల్ కి రూ. 37 కోట్లు మంజూరైన పనులను నత్తనడకన సాగుతున్నాయని, 68 లక్షల వీధి వ్యాపారులకు పూచికత్తులేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ ,జిల్లా కౌన్సిల్ నెంబర్ చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి భానుచందర్, నరేష్,గౌలికర్ జవహర్,ఆవుల సత్యనారాయణ,ఆలేటి కర్ణ, సురేష్ ,మిట్ట వీరేశం,బందారపు మల్లేష్ గౌడ్,జానకిరామ్, సత్యం, బుచ్చిబాబు,గాదె వంశీ ,సుధాగాని శివ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అద్భుత సాధనమే యోగ





హుజూర్ నగర్ జూన్ 19 నిజం చెపుతాం న్యూస్ యోగా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనమని ఆయుష్ యోగ శిక్షకులు రామా%శీ%జిరెడ్డి,యం. రామారావు తెలిపారు.ఈరోజు లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ ధ్యానం, యోగ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, బలాన్ని పెంచడంలో, నిద్రను మెరుగుపరచడంలో మరియు ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుందనయోగా రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచడమే కాక శ్వాసకోశ ఆరోగ్య శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ జూన్ 19(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పార్లమెంట్ సభ్యులు భవిష్యత్తు బావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే స్వగృహంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్ ఎల్ ఏ సంజీవ్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం బడుగు బలహీన వర్గాల కోసం కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారు అని గతం లో దేశం కోసం వారి కుటుంబ సభ్యులు అయిన ఇందిర గాంధీ మరియు వారి తండ్రి దేశం కోసం చివరికి వారి ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని అలాగే గతం లో వారి తల్లి అయిన సోనియా గాంధీ దేశ ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్న కానీ ఆ అవకాశాన్ని మన్మోహన్ సింగ్ కు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భూ భారతి చట్టం రైతులకు ఎంతో మేలు





**- ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య ఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 19(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గంనిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్ గ్రామంలో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య ,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూభూ భారతి చట్టం ప్రజలకు రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని, ఎన్నో ఏండ్ల భూ సమస్యల పరిష్కారానికి ఈ భూ భారతి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు . గత పది సంవత్సరాలుగా ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు .రాష్టం లో ప్రతి ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవెన్యూ అధికారులు,గ్రామ రైతులు,ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మూడు పంటల రైతుబంధు డబ్బులు మొత్తం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**- రైతులను నిలువు దోపిడి చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 19(నిజం చెపుతాం)నారాయణఖేడ్ టౌన్: భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో గురువారం రోజున పత్రిక ప్రకటనలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుండి రైతులకు 2024 సంబంధించిన రబీ మరియు ఖరీఫ్ పంటల రైతుబంధు డబ్బులు రైతుల అకౌంట్లో వేయకుండా ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని చెప్పి ఈ పంటకు సంబంధించిన రైతుబంధు డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేస్తున్నారని అంతేకాకుండా మిగిలిన రెండు పంటల డబ్బులను కూడా రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్, రాజు నాయకులు వెంకట్,కిషన్,రాందాస్, తదితరులు ఉన్నారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఐ టీ ఐ ))ను మంజూరు చేయించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ జూన్ 19(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గత కొద్ది నెలల క్రితం లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని దానికోసం నారాయణఖేడ్ నియోజకవర్గంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఐ టీ ఐ )నీ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అడగగానే వెంటనే స్పందించి తప్పకుండా మీ ప్రాంతానికి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఈరోజు ప్రొసీడింగ్ ఆర్డర్ రావడంతో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు కృతజ్ఞతలు తెలిపారు

# నూతన లింకు రోడ్డులను కలిపి రింగ్ రోడ్డు పనులను ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 19(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ఫార్మేషన్ రోడ్డు పనులను శంకుస్థాపన చేసి గురువారం రోజు నారాయణఖేడ్ పట్టణం లోని కరస్ గుత్తి రోడ్ దగ్గరలో పట్టణం చుట్టూ లింకు రోడ్లను కలిపి రింగురోడ్డు పనులను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, రామ కృష్ణ మాజీ ఎంపీటీసీ, అవుటి శంకర్ ముదిరాజ్,కిషన్ నాయక్,బి.రాజు, శ్రీకాంత్ రెడ్డి,ఆకాష్ రావు పాటిల్ మనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,వెంకట్ నాయక్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు వంతెనపై నుంచి దూకి యువతి ఆత్మహత్య.



శేరిలింగంపల్లి, జూన్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైటెక్ సిటిలోని కార్యాలయానికి వెళ్లిన సుష్మ ( 27 ) తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె తండ్రి అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం దుర్గం చెరువు తీగల వెంకన్న పై నుంచి సుష్మ ఆత్మహత్యకు పాల్పడినట్టు వెల్లడయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హాఫిజ్ పేట్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ జూన్ 19 గురువారం( నిజం చెపుతాం న్యూస్ ) కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ తెలంగాణ మొహమ్మద్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత పెద్దలు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కేక్ ను కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశ ప్రజల బాబు కోసం వారి అభ్యున్నతి కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4800 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనుడు మన రాహుల్ గాంధీ అని, ఇస్ దేశ్ మే జితిని ఉనికి ఆబాది ఉనికి ఉతినీహి హిసే దారి అని చెప్పి భారతదేశంలోని వెనుకబడ్డ జాతులను లేపి సంఖ్యాపరంగా మీ వెనకాల మేమున్నామంటూ దారి చూపించినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ దేశం కోసం తన నానమ్మని పోగొట్టుకున్నాడు, కానీ ఆ నానమ్మ నుండి వచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు దేశం కోసం తన తండ్రిని త్యాగం చేశాడు కానీ తన తండ్రి చూపించిన ముందుచూపుని కాదు, దేశం కోసం అత్యున్నత పదవి త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడు కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వదులుకోలేదు మనుషులందరినీ ఒకేలా ప్రేమించే మంచి మనిషి కొంతమంది ఎంత నిందించినా ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించడం మాత్రం మానుకోలేదు రాజుగా పుట్టి కూడా అతను వారసత్వాన్ని త్యాగం చేసి ప్రజల్లో ఒకడిగా ప్రజల కోసం బతుకుతున్న ప్రజా రాజకుమారుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్.ఖాజా పాషా ఆర్ఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ బి.గోపాల్ నాయక్ 104 డివిజన్ వైస్ ప్రెసిడెంట్, మహమ్మద్ జలీల్ మండల జనరల్ సెక్రెటరీ, బి.జానయ్య, సంజీవ్ సీనియర్ నాయకులు, మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, మహమ్మద్ శంషు, మహమ్మద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మి




సోమాజిగూడ, జూన్ 19,(నిజం చెప్తాం), దేశవ్యాప్తంగా సామాన్య పౌరుల న్యాయ హక్కుల పరిరక్షణ, అవగాహన కొరకు చిత్తశుద్ధితో పనిచేసే లీగల్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మిని ఆ సంస్థ జాతీయ,రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మాజీ కారా సలహా మండలి చైర్మన్ మందా రామచంద్రారెడ్డి, ఎల్.ఆర్.సి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ తెలియజేశారు.ఖైరతాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిజెపి మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శ్యామ్ జాజు, ఇండియన్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు రాకేష్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో జాతీయ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన మంద రాజ్యలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు. లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా మహిళ సాధికారతకు పెద్ద పీట వేస్తుందని, మహిళలను నాయకురాళ్ళుగా నిలపాలని, రానున్న రోజులలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ అధ్యక్ష స్థానాలు కేవలం మహిళలకే కేటాయించనున్నట్టు తెలపడం శుభసూచకమని అన్నారు. ఈ నిర్ణయం సంస్థకు మహిళల అభ్యున్నతి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# యు.ఎస్. కన్సలేట్ ఆఫీస్ ముందు ఇజ్రాయిల్ మారణ హోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ నిరసన

శేరిలింగంపల్లి, జూన్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, ఎంసిపిఐ(యు), సిపిఐ(ఎంఎల్)లిబరేషన్, ఎస్‌యుసిఐ(సి) రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, సిపిఐ(ఎంఎల్)%–% వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2025 జూన్ 19న, ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్, నానక్‌రామ్ గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, యు.ఎస్. కన్సలేట్ ఆఫీస్ ముందు ఇజ్రాయిల్ మారణ హోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు/పత్రికా విలేఖరులు/ పోటో గ్రాఫర్స్ హాజరై కవర్ చేయాల్సిందిగా కోరుతున్నాను. పశ్య పద్మ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు 9490952217. జాన్‌వెస్లీ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి

# పని ఒత్తిడిని తట్టుకోలేక సి ఏ ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జూన్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హైదరాబాద్ లోని ఓ కంపెనీలో పనిచేస్తున్న కామరెడ్డి కి చెందిన చార్టెడ్ అకౌంట్ సురేష్ (28) పని ఒత్తిడిని తట్టుకోలేక సూసైడ్ చేసుకున్నాడు. జూన్ 16 న సోదరి ఇంటికి వెళ్తానని చెప్పి, కొండాపూర్ లోని ఓ సర్వీస్ అపార్ట్మెంట్ కి వెళ్లి తలకు ప్లాస్టిక్ కవర్ చుట్టి హీలియం గ్యాస్ పెంచుకొని మృతి చెందాడు. అతడి సూసైడ్ నోట్ లో పని ఒత్తిడి, జీవితంపై విరక్తి వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు.



# లోన్స్ మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించిన ఎస్ బి ఐ మేనేజర్

జన్నారం , జూన్ 19 (నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో రైతులకి క్రాప్ లోన్ల గురించి జన్నారం మండల %హదీ×% బ్యాంక్ మేనేజర్ మహేష్ క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా క్రాప్ లోన్ తీసుకున్నవారు వాళ్ళకి ఇచ్చిన గడువు లోపు లోన్ కట్టడం జరిగింది. సకాలంలో రుణం కట్టిన వారికి ఆయన ధన్యవాదాలు తెలుపుతూ, రెవెన్యూ మరియు ఫారెస్ట్ ల్యాండ్ లకి కేవలం 1,60,000 మాత్రమే ఇవ్వగలుగుతాం అంతకు మించి ఇవ్వడం కుదరదని,రెవెన్యూ పట్టాలు ఉన్నవారికి ఎంతైనా రుణం మంజూరు అవుతుందని,రుణాలు తీసుకుని సకాలంలో కట్టిన వారికి రుణం పెంచుకోవచ్చని ఆయన తెలిపారు. మళ్ళీ తిరిగి లోన్ కూడా పొందవచ్చని ఆయన తెలిపారు. పౌలిటరి మరియు వివిధ రకాల లోన్స్ గురించి కూడా ఆయన రైతులకు సూచించారు. ఒక మనిషిని బ్యాంక్ నమ్మితే వాళ్ళకి చాల రకాలుగా అనగా స్నేహితులుగా కూడా ఉండవచ్చని తెలిపారు. రెవెన్యూ ల్యాండ్ ఉన్నవాళ్ళకి ఎకరాకు 45 వేల వరకు రుణం పొందవచ్చని ముందు ముందు రుణాలు సరైన క్రమంలో కట్టిన వారికి తర్వాత పెంచుకోవచ్చు పది ఎకరాల ఉన్నవారికి కూడా 3 లక్షల వరకే ఇవ్వచ్చని తెలిపారు. రాజీవ్ యువ వికాసం గురించి అప్డేట్స్ ఏమన్నా వస్తె మీకు సమాచారం అందిస్తామని తెలిపారు. చివరగా సైబర్ క్రైమ్ నేరాల గురించి





కూడా రైతులకి అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులకు ఓ టీ పి లాంటివి చెప్పకూడదని వాటి వల్ల మీరు మీ యొక్క అకౌంట్స్ లోని జమ మొత్తాన్ని కోల్పోతారని తెలియజేశారు. సకాలంలో లోన్స్ కట్టిన వారికి ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మహేష్ రైతులకు సన్మానం చేశారు. కొత్తపేట గ్రామ రైతుల కూడా మాకు సేవ లు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మేనేజర్ మహేష్ కు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాలవత్ లావణ్య – ప్రేమ్ సింగ్,ఎస్ బి ఐ బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ అనుదీప్,రాజేందర్, కొత్తపేట గ్రామ రైతులు ప్రసాద్,తిరుపతి, కాంగ్రెస్ నాయకులు జైవంత్ రావు,ఆనంద్ రావు,గంగన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల మోసాలు రైతుల కష్టాలు..

**- రైతుబరోసా అయిదు ఎకరాల వరకు పూర్తయిందన్న మంత్రి ప్రకటన అవాస్తవం**
**- అసలు భరోసా డబ్బులు ఎవరి జేబుల్లో వెళ్తున్నాయి?**
**- 4 ఎకరాలు ఉన్న వారికే జమ కానీ నిధులు 5 ఎకరాలు పూర్తయ్యాయి అంటే ఎలా నమ్మాలి?**
**- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 19 ( నిజంచెపుతాం ): 2023 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మోసాలే చేస్తుందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు గత 3 దఫాలుగా రైతుబరోసా నిధులు రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని మంత్రులు అబద్ధపు ప్రకటనలు చేస్తూ అమాయకమైన రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు ఈ సందర్భంగా ఈ వర్షాకాల రైతుబరోసాను ప్రభుత్వం ప్రారంభించిందని ప్రారంభించిన ప్రతీ రోజు నుంచి ఎకరం రైతులకు సైతం సరిగా డబ్బులు జమ అవకపోయిన ఈ రోజు తో మొత్తం 5 ఎకరాల వరకు ఉన్న



| Finyear & Season | PPB No Mobile Number | Farmer Name(T)/ Farmer name(E) ( Father Name) | Bank Details(Bank , Branch , Acc No , IFSC Code) | Total Extent , Non Arable Extent, Fallow Extent Paid Extent | Sub Survey Details | Cheque Details (Cheque No., Issued by, Date on the Cheque) | Cheque Distributed date, Cheque Cleared Date | Total Amount | DBT Amount | Cheque / DBT Status | DBT Trans Details (UTR Payment Date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| District : ADILABAD | | | | | | | | | | | |
| Mandal : BAZARHATHNOOR | | | | | | | | | | | |
| Village : BHUTAI BUZURG | | | | | | | | | | | |
| 2025 - Vanakalam | [illegible] 54 | సాదుల్లా SAADULLAA (మహ్మద్) | Telangana Grameena Bank BAZAR HATHNOOR [illegible] TGRB0000005 | 4.3300 0.0000 0.0000 4.3300 | 40/ఇ (4.3300 ) | | | 28950 | 28950 | Submitted in Bills | - |
| | | | | | | | Total | 28950 | 28950 | | |

రైతులకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ చేశామని మంత్రి ప్రకటన చేయడం సమంజసం కాదని మండిపడ్డారు అన్నం పెట్టే రైతులను మోసం చేస్తున్న మొదటి ప్రభుత్వంగా కాంగ్రెస్ పేరు సంపాదించిందని విమర్శించారు 5 ఎకరాలకు పూర్తిగా రైతుబరోసా నిధులు జమ కాలేదనడానికి తానే ప్రత్యేక్ష సాక్షి అని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు తనకు 4 ఎకరాల 33 గుంటల వారసత్వ భూమి ఉందని వ్యవసాయ శాఖ అధికారి వద్ద అన్ని విధాలుగా అర్హులుగా గుర్తించబడ్డ పట్టదారుడినని పేర్కొన్నారు అధికారులు అందజేసిన రైతుబరోసా ఎలిజిబుల్ సమాచారాన్ని సైతం సాక్షం కింద అందజేస్తున్నాను మంత్రులు ఇకనైనా అబద్దాలు మానాలని ఇచ్చేంతనే ఇవ్వాలి కానీ అబద్దాలు చెప్పి అమాయకమైన రైతులను ఇలా అబద్ధాల హామీలతో నమ్మక ద్రోహం చేయొద్దని అన్నారు స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం చేస్తున్న ఒక డ్రామా గా దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**- యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్ గౌడ్**

తుంగతుర్తి జూన్ 19 నిజం చెపుతాంతుంగతుర్తిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని గురువారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము జోహార్, తుంగతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చింతకుంట్ల హరీష్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి




కొండగడుపుల నవీన్, దంతాలపల్లి మనోజ్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్**

తలమడుగు జూన్ 19( నిజం చెపుతాం ప్రతినిధి ): లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ గారి క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ మండల అధ్యక్షుడు వసంత్ రావు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు ప్రతిపక్ష నాయకుడుగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఉన్నారని తెలిపారు బోథ్ నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు అని పేర్కొన్నారు అలాగే నేరడిగొండ మండల కేంద్రం లో బోథ్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం



పోతారెడ్డి ఆధ్వర్యంలో లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పండ్ల పంపిణి చేశారు ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి నేరడిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీరాసింగ్ బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్ సీనియర్ నాయకులు రమేశ్ కుంట శంకర్ యువ నాయకులు ఎండి సద్దాం దయాకర్, మనోజ్, అశోక్ మురళి లక్ష్మణ్ శ్రీమంత్ క్రాంతి రమణ సిద్దు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసాను పథకం సద్వినియోగం చేసుకోండి

తలమడుగు జూన్ 19( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఈ వానాకాలం 2025 సీజన్ కు సంబదించిన రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందాలి అనుకుంటున్నా నూతన రైతులకు రేపే చివరి అవకాశం రైతులుగా పట్టా పాసుబుక్స్ మంజూరు పొందిన కొత్త రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తలమడుగు మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి తెలిపారు దరఖాస్తు చేసుకోవాలనుకునే రైతులు రైతు భరోసా దరఖాస్తు పత్రం తో పాటు రైతు యొక్క ఆధార్ కార్డు బ్యాంకు పాస్ బుక్ వివరాలు పట్టాదార్ పాస్ బుక్ వివరాలను ఆయా గ్రామాలకు సంబందించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయ్యాలని ఈ నెల 20 వ తేదీ వరకు తగిన పూర్తి సమాచారం తో సమర్పించాలని ఆ తరువాత చేసే దరఖాస్తులు చెల్లవు అని తెలిపారు

# హామీలు నెరవేర్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి

జన్నారం , జూన్ 19 , (నిజం చెపుతాం న్యూస్) ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేశాక స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ ఎర్రబెల్లి రఘునాథ్,బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రితేష్ రాథోడ్ గార్లు జన్నారం మండలంలో సమావేశంలో భాగంగా తెలియజేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా పైన ఓటు వాడికి నైతిక హక్కుల లేదన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వానికి ప్రజాపోటులోనే ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధ చెబితేనే తెలంగాణ పేర్కొన్నారు. గ్రామంలో జరిగే అభివృద్ధి పనులు నిధులు అన్ని ఎక్కువగానే ఉద్యోగుల ఉపాధ్యాయులకు వచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాన్ని అప్పుల బాధ తీరుతుందని తెలిపారు. గ్రామంలో ఇస్తున్న విద్యుత్ దీపాలు హామీ రేషన్ బియ్యం ప్రతి ఒక్కటి బిజెపి ప్రభుత్వం అందిస్తుందని ప్రజల్లో కి ఇవన్నీ తీసుకెళ్లాలని ఆయన కోరారు. మోది గారి 11 సంవత్సరాల పాలలను ఒక్కసారి ప్రతీ ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల



బిజెపి అధ్యక్షులు మధుసూదన్ రావు,జిల్లా కౌన్సిల్ నెంబర్ కొంతం శంకరయ్య బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు !

జన్నారం , జూన్ 19 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో నివాసముంటున్న దుమాళ్ళ రాజ్ కుమార్ (26), సోమవారం రోజున నెరేళ్ల గుట్ట వద్ద బైక్ ఆక్సిడెంట్ అవ్వడంతో హుటాహుటిన కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు మెదడుకు బలమైన దెబ్బ తగిలింది అలాగే కాలు కూడా విరిగింది అన్నారు. డాక్టర్లు బ్రెయిన్ సర్జరీ చేయాలని



చెప్పారు. ఆపరేషన్ కొరకు సుమారు 15 లక్షల ఖర్చు అవుతుందని అన్నారు. కాగా చేతిలో డబ్బులు లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి రాజ్ కుమార్ ను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. దాతలు 8142380954 దుమాళ్ళ వంశీకృష్ణ రాజ్ కుమార్ వల్ల అన్నయ్య కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా తమ వంతు సాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# కీతవారి గూడెంలో బిజెపి సంకల్ప సభ...

గరిడేపల్లి జూన్ 19 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం, కీతవారిగూడెం గ్రామంలో బీజేపీ సంకల్ప సభ నిర్వహించబడింది. గురువారం రోజు గరిడేపల్లి మండల మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి, బీజేపీ హుజుర్నగర్ నియోజకవర్గ సంకల్ప సభ ఇంచార్జ్ వక్త సాధినేని శ్రీనివాస్, బీజేపీ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొబ్బ భాగ్య రెడ్డి, బిజెపి గరిడేపల్లి మండల సంకల్ప సభ ఇన్చార్జి బాల వెంకటేశ్వర్లు పాలొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలైన స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వలా యోజన, జనధన్, ముద్రా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి పథకాల ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు ప్రతి నెలా 5 కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతున్నదని గుర్తుచేశారు. ఈ పథకం ప్రధాని మోదీకి సామాన్యులపై ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తుందన్నారు. మోదీ పాలనలో దేశ భద్రత బలోపేతం చేయబడిందని, ఆర్థిక వ్యవస్థ స్థిరత సాధించిందని, అంతర్జాతీయంగా భారత్ గౌరవ స్థానం



సంపాదించిందని వారు వివరించారు. పుల్వామా దాడికి స్పందనగా చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ మాదిరి చర్యలు దేశ శక్తిని ప్రపంచానికి చూపించాయని అన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కార్యాచరణ వేగవంతం చేయాలని, యువతను పార్టీలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ అంజయ్య, జనిగల శ్రీనివాసు, పోలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, యడవల్లి చంద్రశేఖర్ రెడ్డి, చిత్తలూరు సోమయ్య, కాంపాటి రాజు, మేకపోతులు వీరప్రసాద్, అనంత గురువయ్య, నర్సింగ్ నాగ సైదులు మండవ సత్యం, పగిడి రాధాకృష్ణ, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేశంపేట మండలంలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**- షాపుల్లో రికార్డులు సక్రమంగా ఉన్నట్లు వ్యవసాయ అధికారి శిరీష స్పష్టం**
**రైతుల్లో నమ్మకాన్ని పెంచే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు**



కేశంపేట, జూన్ 19(నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రములో రైతులకు నాణ్యమైన ఎరువులు సరఫరా చేయాలని లక్ష్యంగా కేశంపేట మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులపై మండల వ్యవసాయ అధికారి శిరీష ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో షాపుల లైసెన్సు వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలు, బిల్లుల జాబితాలు, గిడ్డంగుల్లో నిల్వలు వంటి కీలక అంశాలను సమీక్షించారు.

# బీఆర్ఎస్ అక్రమార్కులను ఉరితీసినా పాపం లేదు..

**- ఎమ్మెల్యే వీర్లపల్లి సంచలన వాక్యాలు...**



షాద్ నగర్ జూన్ 19 (నిజం చెపుతాం)బీపదేళ్ల పాలనలో పలు అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఉరి తీసినా పాపం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ నా ఫోన్ ట్యాప్ చేసినా తనకు ఇబ్బంది లేదని అన్నారు. ఎందుకంటే ఫోన్లో ఒకటి, బయట ఒకటి మాట్లాడే అలవాటు తనకు లేదన్నారు. కానీ పదేళ్లపాటు సామాన్యుల కష్టాన్ని అడ్డంగా దోచుకొని వారి జీవితాలను అంధకారంలోకి నెట్టిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులను ఉరి తీయాలని ఆయన సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# పేద మహిళలకు 2500 ఎప్పుడు ఇస్తారు

**- రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి**
**బుద్దుల జంగయ్య ప్రశ్న**



కేశంపేట జూన్ 19 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని నిడ్దవెల్లి గ్రామం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి సమావేశాం మండల నాయకులు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇంటి ఖర్చులకోసం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పాలక కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ హామీని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు ఇప్పటికే 6 గ్యారంటీలు సక్రమంగా అమలు కాక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2500 హామీ హామిగానే మిగిలిందని అది ఎప్పుడు అమలు పరుస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు సాధ్యంగాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం నేడు ఖజానాలో డబ్బుల్లేవని ప్రజల ముందు చెప్పడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ హామీ కూడ నత్త నడకనే అమలవుతుంది తప్ప హటాహసంగా అభివృద్ధి పదంలో ఏ ఒక్క హామీ అమలవుతలేదని ఆయన విమర్శించారు వెంటనే 2500 రూపాయలు పేద మహిళల అకౌంట్లో వెయ్యాలని లేనియెడల పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు నరేంద్ర మోడీ బిజెపిప్రభుత్వం వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలను విస్మరిస్తున్నారని ఉపాధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ నేటికీ రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనిలో భాగంగా హరితహారం పేరా రోడ్ల పొంటి మొక్కలు నాటుతున్నారు కానీ పోదేన లేక చాలావరకు మొక్కలు చనిపోతా ఉన్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా ఉందని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే పెట్టిన మొక్కలు ఔటికి పోదెన ఉంటే నేడు పెద్ద చెట్లుగా మారి నీడనిచేవని ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని అడిగారు ఉపాధి హామీ నిధులను దారి మళ్లించి హరితహారానికి నర్సరీలకు కేటాయింపులు చేసి ఖర్చు చేస్తున్నారని పని చేసిన పస్తులు ఉంటున్న ఉపాదిహామి కూలీలకు కూలి డబ్బులు మాత్రం రావడం లేదని అన్నారు ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయలు కేటాయించి 200 రోజులు పనులు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ 700 ఇవ్వాలని ఆయన కేంద్ర బిజెపినరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వై దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా లాలయ్య ఉపాధ్యక్షులుగా జయమ్మ చేన్నమ్మ కార్యదర్శులుగా మల్లేష్ శంకర్ కోశాధికారిగా లక్ష్మమ్మలతో పాటు కమిటీ సభ్యులుగా మరో 7 మందిని ఎన్నుకోవడం జరిగింది అని ఆయన తెలిపారు

# అదనపు తరగతులను ప్రారంభించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్ చెరు జూన్ 19 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు తరగతులను ప్రారంభించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతులు నిర్మించడంతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ప్రతి తరగతికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తో పాటు రంగురంగుల బొమ్మలు, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలు వేయించడం జరిగిందని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణాన్ని సైతం ఆధునికరిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ కోర్టులను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 975 మంది, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



శేరిలింగంపల్లి, జూన్ 19 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్ అద్వర్యంలో చందా నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల మద్య కేక్ కట్ చేసి,పెద్దలకు పండ్లు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాంద్ర రాంచందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, మియా పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్, సురేష్ యాదవ్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

**- మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**
**- ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం..**



పటాన్ చెరు జూన్ 19 (నిజం చెపుతాం)వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కేశంపేట జోన్ 19 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వై గిరి యాదవ్ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించి రాహుల్ గాంధీ పేద మధ్యతరగతి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని భారతదేశనికి మార్గదర్శకనిగా నిలిచినాడు. 2029 ఎన్నికల్లో గెలిచి భారతదేశ ప్రధాని కావలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు, తైద పర్వతాలు,ఆనంద్ రెడ్డి, కోడూరు రాములు, నర్సింహులు, విజయ్ రెడ్డి, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, బాలాజీ, నర్సింగ్ గౌడ్, కోడుపర్తి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాలు, బి బ్లాక్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు రాణి భర్కం లలిత, యువజన కాంగ్రెస్, నాయకులు అమీర్, ఆవా రాఘవేందర్, రాజేందర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 19(నిజం చెపుతాం)మనూర్ మండల కేంద్రనికి చెందిన రోత గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14,000 రూపాయల చెక్కును మరియు నాగల్ గిద్ద మండలం శ్యామాతండాకు చెందిన జాదవ్ అంజి బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 8000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు గురువారం రోజున అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్, రాజు, మాజీ ఆత్మ డైరెక్టర్ వెంకట్, నాయకులు కిషన్,రాందాస్, తదితరులు ఉన్నారు.

# రైతులకు తుంపర సేద్య పరికరాల పంపిణీ





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ఇంచార్జి జూన్ 19(నిజం చెపుతాం )నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా ఈరోజు రైతులకు అందించిన లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూగత 10 సంవత్సరాల నుండి రైతులకు సబ్సిడీ ద్వారా రైతు పనిముట్లను గాని, విత్తనాలను గాని, కనీసం సబ్సిడీ అనే పదమే లేకుండా చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతుల కోసమే కాంగ్రెస్ పార్టీ ఉందని అందుకనే రైతులకు అవసరమయ్యే డ్రిప్ పైపులు మరియు ట్రాక్టర్ పనిముట్లు, వంటి వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తున్నామని అన్నారు.నారాయణఖేడ్ ప్రాంతం వెనకబడిన ప్రాంతమని నారాయణఖేడ్ నీటి ఎద్దడి ఎక్కువ ఉందని ప్రత్యేకంగా రైతుల గురించి ఆలోచించి ఆర్టి కల్చర్ అధికారులతో మాట్లాడి మా ప్రాంత రైతులకు డ్రిప్ పైపులను అందివ్వాలని దానివలన రైతులకు నీటి ఆదా మరియు సమయం కాలం తక్కువ పడుతుందని ఉద్దేశంతో అధికారులతో మాట్లాడి గత ప్రభుత్వంలో అప్లికేషన్ పెట్టుకున్న రైతులకు పనిముట్లను అందించామని గత ప్రభుత్వంలో లాగా కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ%శ్రీ% అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారీ సోమేశ్వర రావు, ఆర్టి కల్చర్ అధికారీ పండరి, మౌనిక, అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్, జైన్ డ్రిప్ ఇరిగేష్ అధికారి దివాకర్ రెడ్డి,జిల్లా అధికారీ విజయ్, పండు,జైపాల్ రెడ్డి, మరియు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి.రాజు,శ్రీకాంత్ రెడ్డి, ఆకాశరావు పాటిల్ మనుర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 19(నిజం చెపుతాం)మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంజీ వెంకట్ రావు గారికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి. మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,కుమ్మరి పరమేష్,మాజీ ఎంపిటిసి ముజామిల్,విశ్వనాథ్ రావు పాటిల్, నరేష్



రావు పాటిల్,గుండప్ప, సమీ, ఏండి మహమ్మద్, వజీద్, రఫీక్,సంతోష్ రావు, నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదరునికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 19 ( నిజం చెపుతాం) : నేరడిగొండ మండలంలోని బుద్ధికొండ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ యొక్క ఇందిరమ్మ ఇల్లు పేదలకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవనీయులు రేవంత్ అన్న ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు వస్తదని ఆయన చెప్పారు ఆయన వెంట మండల అధ్యక్షుడు ఆడే వసంతరావు బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతా రెడ్డి గారు సీనియర్ నాయకులు ఏలేటిరాజశేఖర్



రెడ్డి,కళ్లెం నారాయణరెడ్డి సద్దాం మురళి భాస్కర్ రెడ్డి పెద్దన్న జక్కుల నారాయణ ఏనుగు రమేష్ రెడ్డి, రామ్ రెడ్డి ఏనుగు లక్ష్మారెడ్డి దయాకర్ సిద్దు శివ క్రాంతి శ్రీమంత్ రోహిత్ శ్రుతీన్ లక్ష్మారెడ్డి గజ్జల అశోక్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా కృషిని కార్తీక్ నియామకం

**- జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్రాజు**

భద్రాచలం జూన్ 19 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ముఖ్య కార్యకర్తలు సమావేశం స్థానిక భద్రాచలం ఏఎంసీ కాలనీలో జరిగింది, డివిజన్ అధ్యక్షుడు కుషిని నాని అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్రాజు హాజరయ్యి మాట్లాడుతూ కార్తీక్ కి డివిజన్ పదవి ఇవ్వడం జరిగింది మాలల గురించి కష్టపడాలని మాల విద్యార్థులు మాల మేధావులు మాలల్ని గౌరవించి ముందుకు తీసుకెళ్లాలని కుషిని కార్తీకి డివిజన అధ్యక్షుడుగా నియమించటం జరిగింది, ఈ కార్యక్రమంలో బర్ల



రామకృష్ణ ,శ్యాము, కనకరాజు, యేసు, శాంతి, రాజు, శామ్యూల్ రాజు, దర్శన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలం జూన్ 19 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో సహాయ కోశాధికారి కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,పచ్చదనంతో భద్రాచలం నియోజకవర్గం నిండుగా ఉండాలని ఉద్దేశంతో గ్రీన్ భద్రాద్రి వారు మొక్కలు నాటడం అభినందనీయం.నిత్య కళ్యాణం పత్యతోరణంతో భద్రాద్రి నిత్యం పచ్చదనం గా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.భద్రాచలం వచ్చే భక్తులకు, యాత్రికులకు పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్



కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ చౌక్ నందు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**- రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు**
**- నిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు**
**- దేశ ప్రజల తరఫున ప్రశ్నించే ఏకైక గొంతుక**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పాలేరు జూన్ 19 ( నిజం చెపుతాం న్యూస్ ) రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో ( రాజీవ్ చౌక్ ) నందు చిన్నారితో కలిసి కేక్ కట్ చేసిన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. రాహుల్ గాంధీ గారి 55వ పుట్టినరోజు సందర్భంగా, కూసుమంచి మండల కేంద్రం, ప్రధాన కూడలి, రాజీవ్ చౌక్ లో, కూసుమంచి మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, పార్టీ అభిమానులు, యువజన విభాగం, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు. యువతకు ఆదర్శం, నిరంతరం దేశ ప్రజాసామ్యాల పై పోరాడుతూనే ఉంటారూ, కాంగ్రెస్ పార్టీకి ఆశకిరణం, ధృవతార అని, ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు, సామాజిక న్యాయం జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని





కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కూసుమంచి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనిమియా పై అవగాహన

మధిర, జూన్ 19 నిజం చెపుతా%శీ%: ఖమ్మంజిల్లా పాలన అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జిల్లా సికిల్ సెల్ అనిమియా నోడల్ అధికారుల ఆదేశాలు మేరకు గురువారం ఉదయం, మధిర నియోజకవర్గ మండలలో పీహెచ్ సీ దెందుకూరు, వైద్యులు డాక్టర్ బి. సాయి పృథ్వీరాజ్ నాయక్ .పిహెచ్ సి బోనకల్ వైద్యురాలు స్రవంతి, ఆధ్వర్యంలో దెందుకూరు శుక్రవారపేట, బోనకల్ రావినూతల, యస్ టి జనాభా ఉన్న ప్రాంతంలో సికిల్ సెల్ అనిమియా నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు సంపూర్ణముగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా పృథ్వి రాజ్, సి ఎచ్ ఓ వి వెంకటేశ్వర్లు, స్రవంతి, మాట్లాడుతు జూన్ 19 నుండి జులై 3 వరకు ప్రజలలో సికిల్ సెల్ అనిమియా గురించి అవగాహన పరచి ప్రధాన%శీ%గా ట్రైబల్ జనాభా నివసించు ప్రాంతంలో ఎక్కువ వంశ పారం పర్యంగా వస్తుంది అని దీర్ఘకాలిక రక్తహీనతతో ఇబ్బందులు పడుతున్నవారు వెంటనే ప్రభుత్వ వైద్యుల వద్దకు వెళ్ళాలి అని పలు విషయాలు వైద్య పరిభాషలో వారికి అర్థం అయ్యేవిధంగా సంపూర్ణముగా వివరించారు. ఈకార్యక్రమంలో, బోనకల్ ఎంపీడీవో రమాదేవి,






సూపర్వైజర్ దానయ్య, పీహెచ్ ఆరోగ్య సిబ్బంది ఆయా ప్రాంతాలతో పాటు ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య, ఎఎన్ఎమ్ రత్నమాల, ఆశ కార్యకర్తలు సత్యవతి కళ్యాణి, బేగం ఐకేపీ అంగన్వాడీ జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ మండల 13 వ మహాసభను జయప్రదం చెయ్యండి

**- సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని**

జూన్,19: (నిజం చెపుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూలూరుపాడు మండలం,సీపీఐ జూలూరుపాడు13 వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పేద ప్రజలు,కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు జూన్ 21న జూలూరుపాడు లో జరిగే 13వ మండల మహాసభ ను కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



సీపీఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా హాజరవుతారని తెలిపారు మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా సీపీఐ నాయకులు కంచర్ల రాఘవేంద్రరావు ఎస్.కె బుడేన్ పాషా నిమ్మటూరి లచ్చయ్య,పత్తిపాటి మహేష్ శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి...

**- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి**

భద్రాచలం జూన్ 19 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దేశంలో రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అంతకంతకు పెరిగిపోతున్నాయని మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి యువతులపై మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చందద్రావు భవనంలో ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన భద్రాచలం పట్టణ విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ అధికారం చేపట్టాక మహిళలను వంటింటికే పరిమితం చేయాలన్న విధానాలతో ముందుకెళు న్నారని ఆరోపించారు. మనువాదాన్ని ముందుకు తీసుకొస్తూ మహిళా హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు వివక్షత రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోని మహిళను చెట్టు కట్టేసి దాడి చేసిన సంఘటన చోటుచేసుకుందని గుర్తు చేశారు. మహిళలపై




జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. మహిళా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసేందుకు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అన్ని వార్డులలో మహిళా కమిటీలను ఏర్పాటు చేయాలని చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పట్టణ కార్యదర్శి సక్కుబాయి కనక ఎం సుబ్బలక్ష్మి జి నాగలక్ష్మి తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పాలేరు జూన్ 19 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో డబుల్ బెడ్ రూం ఇళ్లను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనమేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఆయన అన్నారు. మంత్రి




పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.

## కెమిస్ట్ - డ్రగ్గిస్ట్ జిల్లా గౌరవ సలహాదారులుగా నంగునూరు కృష్ణ

రాజపేట,జూన్19(నిజంచెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మూడవ టర్మ్ సమావేశం భువనగిరి న్యూ వివేరా హోటల్లో గురువారం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారులుగా మరియు ఈసీ మెంబర్గా రాజపేట మండల కేంద్రానికి చెందిన నంగునూరు కృష్ణమూర్తిని,నంగునూరు సోమయ్యను నియమించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులుచే జిల్లా అధ్యక్షుడు ధనుంజయ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ధనుంజయ మాట్లాడుతూ. రాబోయే మూడు సంవత్సరాల్లో నూతన భవనం ఏర్పాటు చేసుకునేందుకుదాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. అధ్యక్షుడు కోరగానే తమ తమ వంతుగా దాతలు సహాయం ప్రకటించారు, ఇందుకు ధనుంజయ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, సూర్యాపేట ఇన్స్పెక్టర్, మిర్యాలగూడ డ్రగ్ ఇన్స్పెక్టర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 700 సర్వే నెంబర్లు105 మందికి పక్కా ఇళ్ల స్థలాలు చూపించాలి

**- సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:19(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ పట్టణ కమిటీ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణ కమిటీ సమావేశము కార్యవర్గ సభ్యులారు కల్లూరి నాగమణి అధ్యక్షతన జరిగినది.భువనగిరి పట్టణంలో మొదుగుంపల్లి రోడ్డు పక్కన 700 సర్వే నెంబర్లు105 మందికి పట్టాలు ఇచ్చి 20 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు జాగా చూపించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానం చేసి18 నెలలు దాటిన నేటికీ వాగ్దానాల అమలు చేయకపోవడం విస్మరించారు. ఇంటి జాగా లేనివారికి ప్రభుత్వ భూమిలో ఐదు లక్షలుతో ఇల్లు కట్టిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు గతంలో పట్టాలి ఇచ్చిన వారికి అదే స్థలములో ఒకే దగ్గర ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.ప్రభుత్వ ప్లాన్ ప్రకారం ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తానని అంటున్నారు.అది 50 గజాలు లోనే కానీ ఉన్న పెంకటిల్లు రేకుల ఇల్లు తీసివేసి ఎన్నో ఆశలతో ఐదు లక్షలతో ఇల్లు వస్తదని ఉన్న ఇల్లును కూల్చివేశారు వారి సొంత స్థలంలో వారి నష్టపోకారము 5 లక్షలు సహకారం చేస్తూ మరికొంత యజమాని పెట్టుబడి పెట్టుకునే వారికి అవకాశం కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రతి ఇంటి మహిళలకు 2500 ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఆసరా పెన్షన్ 2000 నుంచి 4000 వరకు వికలాంగులకు 3000 నుంచి 6000 వరకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు అంగవైకల్యం ఉన్న పెన్షన్ వస్తున్న వారు మరణిస్తే భార్యకు రావడం లేదు. అది వెంటనే అమలు చేయాలి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి మూడు నెలల బియ్యము ఒకేసారి రేషన్ ఇవ్వడం వలన రేషన్ కార్డులో కొత్తగా పేర్లు నమోదు అయినా వారికి ఈ బియ్యము వర్తించడం లేదు కొత్తగా పెళ్లి చేసుకున్న వారి పేర్లను అమ్మగారి ఇంటి వద్ద పేరు తీసి వేసిన తర్వాతనే రేషన్ కార్డులో కొత్తగాపేరు నామోదని పిలుపునిస్తున్నారు.పేరు తొలగించటం వెంటనే అమలు చేయడం లేదు కొత్తగా పేర్లు మాత్రమే నమోదు కావడం లేదు రేషన్ రావడంలేదని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు కొత్తగా ఆధార్ కార్డులు కు మీ సేవలో వెళితే వెళ్లే సైట్ రావడంలేదని సాకులు చెబుతున్నారు మీ సేవల చుట్టూ తిరిగి రోజు కూలి చేసుకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇది వెంటనే కలెక్టర్ పరిష్కరించాలని తెలియజేస్తున్నాను ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య పట్టణ నాయకులు బర్ల వెంకటేష్ వల్దాస్ అంజయ్య దాసరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,జూన్ 19,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1518 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా బీరెల్లి నిఖిత శ్రీకాంత్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా వీరి అక్క బావ గారైన ఐరెడ్డి శ్రీలత విజయసింహా రెడ్డి దంపతులు, అక్కనపల్లి పోచయ్య గారి వర్ధంతి సందర్భంగా అక్కనపల్లి పర్శరాం మౌళిక దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహితుల దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్బుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, తోట రాజు, అక్కనపల్లి పర్శరాం, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ నిత్యాన్నదానం ట్రస్ట్ కు 2లక్షల రూపాయలు విరాళం





వేములవాడ,జూన్ 19,(నిజం చెపుతాం)న్యూ ఢిల్లీ లో ప్రస్తుతం నివాసముంటున్న బోయినపల్లి మండలం వరదవెల్లి వాస్తవ్యులైన పీచర శ్రీహర్ష, సుప్రీంకోర్టు అడ్వకేట్ కుటుంబ సమేతంగా వారి స్నేహితులైన శ్రీ కృష్ణ కుమార్ తో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ నిత్యాన్నదానం ట్రస్టు కు పీచర శ్రీహర్ష రూ. ఒక లక్ష మరియు వారి స్నేహితులు మరొక సుప్రీంకోర్టు అడ్వకేట్ శ్రీ కృష్ణ ఒక లక్ష రూపాయలు విరాళం గా పరిపాలన విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రవణ్ కు అందజేశారు.

# కెమిస్ట్ - డ్రగ్గిస్ట్ జిల్లా గౌరవ సలహాదారులుగా నంగునూరు కృష్ణ



రాజపేట,జూన్19(నిజంచెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మూడవ టర్మ్ సమావేశం భువనగిరి న్యూ వివేరా హోటల్లో గురువారం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారులుగా మరియు ఈసీ మెంబర్గా రాజపేట మండల కేంద్రానికి చెందిన నంగునూరు కృష్ణమూర్తిని,నంగునూరు సోమయ్యను నియమించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులచే జిల్లా అధ్యక్షుడు ధనుంజయ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ధనుంజయ మాట్లాడుతూ. రాబోయే మూడు సంవత్సరాల్లో నూతన భవనం ఏర్పాటు చేసుకునేందుకుదాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. అధ్యక్షుడు కోరగానే తమ తమ వంతుగా దాతలు సహాయం ప్రకటించారు, ఇందుకు ధనుంజయ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్, సూర్యాపేట ఇన్స్పెక్టర్, మిర్యాలగూడ డ్రగ్ ఇన్స్పెక్టర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,జూన్ 19,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణ తల్లి చౌక్ వద్ద వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్యన అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఒకరినొకరు కేకు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి పుట్టినరోజు వేడుకల్లో వేములవాడ శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు

# అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీ షర్టు పంపిణీ

**- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన ఆధ్వర్యంలో పంపిణీ**




వేములవాడ,జూన్ 19,(నిజం చెపుతాం)లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ శాతవాహన ఆధ్వర్యంలో అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ,ఖో ఖో టీం విద్యార్థిని విద్యార్థులకు టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.విట్టల్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ఆటలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంచుతాయని టీ షర్టులను ఉపయోగించుకొని పోటీలలో గెలవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలలో మంచి ప్రతిభ కనపరుస్తాం అని చెప్పుతూ, చాలా సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు మానువాడ శంకర, ఉపాధ్యాయులు బి.రమేష్,దేవేందర్,కామణి రవీందర్,ఎన్. రమేష్, పిఈటిలక్ష్మి నారాయణ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం

**- యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న**

**- ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు**



రాజన్న సిరిసిల్ల,జూన్19,(నిజం చెపుతాం)నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ..చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సామిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప ,డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు, జరిమానలు తప్పవు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపీఎస్.**



రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్ 19, (నిజం చెబుతాం)గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులు ఉండి తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై నాన్ బెయిలబుల్ వారెంట్లను(%చీడీఔం%) అమలుపరచడానికి అధికారులు,సిబ్బంది కృషి చేయాలి.జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు,జరిమానాలు తప్పవు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి అని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని,రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని , ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పకడ్బందీగా జారీ చేయాలిప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు.జిల్లా వ్యాప్తంగా ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు జరిమానలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో సి.ఐ లు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రాజాపూర్ మే19, (నిజం చెపుతాం)జడ్చర్ల ముద్దుబిడ్డ జనంపల్లి అనిరుధ్ రెడ్డి శాసనసభ్యులు జడ్చర్ల పిలుపు మేరకు,రాజాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్కి ఆధ్వర్యంలో ఐఎన్సీ అగ్ర నాయకులు ప్రస్తుత లోభారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలుని జరుపుకున్నారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యం ఆరోగ్యం%డ% రాజ్యాంగం ఫలాలుని అందరికీ అందేలా ప్రస్తుత ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారి స్ఫూర్తిని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ఉమ్మడి బాలానగర్ ఏఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ గోపీనాథ్ నాయక్, మైనార్టీ సెల్ నాయకులు నజీర్ బేగ్,కావలి శివకుమార్, యువ నాయకులు రాఘవేందర్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు%డ%మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ జెసిబి చైన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం..



రామగుండం జూన్ 19, (నిజం న్యూస్)రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..నగర అభివృద్ధి,పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు,15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల నుండి మంజూరైన నిధులతో..మినీ జెసిబి చైన్ మిషన్ ను కొనుగోలు చేయబడింది.ఈ యంత్రాన్ని ప్రధానంగా ఓపెన్ డ్రైన్ల శుభ్రత, నగరంలో ఎడతెరిపి లేని పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించ నున్నారు.

ఈ సందర్భంగా,మినీ జెసిబి చైన్ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ రిబ్బన్ కట్ చేసి,యంత్రాన్ని ప్రజల సేవకు అంకితం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నగరాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో మున్సిపల్ కార్పొరేషన్ పాత్ర ఎంతో మైలు రాయిగా మారుతోంది. పారిశుద్ధ్య రంగాన్ని బలోపేతం చేయడంలో..ఇది ఒక ముఖ్యమైన అడుగు.నేటి సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక మిషనరీ ఉపయోగించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతాం అని తెలిపారుఈ మినీ జెసిబి చైన్ మిషన్ ద్వారా..ఓపెన్ డ్రైన్లను త్వరితగతిన శుభ్రపరచగలగడం,మానవ శ్రమను తగ్గించడం,పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తిచేయడంనగర శుభ్రత నిలబెట్టడం,వంటివే కాక,నగర పౌరుల ఆరోగ్య పరిరక్షణకు కూడా.. ఇది పెద్ద ఉపయోగకరంగా నిలుస్తుంది.ఈ కార్యక్రమంలో..మాజీ మేయర్ కమిషనర్,మున్సిపల్ కార్పోరేటర్లు,నాయకులు అధికారులు,కార్మిక సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు కూడా,ఈ యంత్రం ప్రారంభాన్ని స్వాగతించారు.కమిషనర్ మాట్లాడుతూ...ఇది మన కార్పొరేషన్ అభివృద్ధికి మరో ముందడుగు.తద్వారా ప్రజల అవసరాలను త్వరగా తీర్చేందుకు మున్సిపాలిటీ సిద్ధంగా ఉంది అని,పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం శాసనసభ్యులు మున్సిపల్ అధికారులతో,సమావేశమై నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ప్రజా అవసరాలను గుర్తించి, నగర అభివృద్ధికి మరింత నిధులను రాబట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలు కూడా,ఈ యంత్రం ప్రారంభానికి ఆనందం వ్యక్తం చేశారు.నగరంలో శుభ్రతకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందచేసిన జయశంకర్ ఫౌండేషన్



జయశంకర్ భూపాలపల్లి, గణపురం (నిజం చెపుతాం) జూన్ 19: భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, మైలారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దసరాపు భద్రయ్య కు మరియు ముత్యాల సంపత్ కు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ కావడం జ్ఞరిగింది దీనితో వారికి తలకు మరియు బాడీకి తీవ్రమైన దెబ్బలు తగలడంతో హైదరాబాదులోని హాస్పిటల్కు తీసుకువెళ్లడం జరిగింది వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబం దాతల సహకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్నికి మనోధైర్యం కల్పించి వారి వైద్యానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్, మొర్రి గణేష్, మరియు తది ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ నూతన మండల కమిటీని ప్రకటించిన భాజపా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి



రామగుండం జూన్ 19, (నిజం న్యూస్)జనగామ మండల ప్రధాన కార్యదర్శిగా.. బండారి శ్యాం పటేల్జనగామ మండలంలో 45 మందితో జాబితాను తయారు చేసి,మండల అధ్యక్షులు గుండబోయిన బ్రాహ్మయ్య, జిల్లా అధ్యక్షులుకు పంపగా.. నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ప్రకటించడం జరిగింది.ప్రతీ గ్రామం మరియు పట్టణాలలో.. భారతీయ జనతా పార్టీ కార్య కలాపాలను మరింత బలోపేతం చేయడం కోసం,ఈ కమిటీ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు.జనగామ మండలం ప్రధాన కార్యదర్శిగా..బండారి శ్యామ్ పటేల్ నియమితులయ్యారు.ఈ కమిటీ ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులకి,కమిటీ ఏర్పాటుకు సహకరించిన,ఎస్ సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ కి రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి కి జనగామ మండలం అధ్యక్షులు గుండెబోయిన భూమయ్యకి కృతజ్ఞతలు తెలియజేసారు.

# జగ్గన్నపేట గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ...

### - మంత్రి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) జూన్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లాలోని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాలకు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విధ్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 15 సం.ల నుండి 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాలను అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాన్నివినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని, తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధికల్పించినప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి గారు మాట్లాడుతూ జిల్లాలో మంత్రివర్యులు ధనుసరి అనసూయ సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు.జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు. అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వం లో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి, జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు.నంతరం ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్టు సీడీపీవో శిరీష ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం లో చేరిన చిన్నారులకు మంత్రి సీతక్క , కలెక్టర్ లు అక్షరాభ్యాసం చేశారు. పిల్లలు మంత్రి సమక్షంలో ఎంతో ఉల్లాసంగా పాటలు పాడి వినిపించారు. పిల్లల ఉత్సాహాన్ని చూసి మన అంగన్వాడీ పిల్లలు కార్పోరేట్ కు ధీటుగా ఉత్సాహంగా చదవడం ఎంతో సంతోషంగా ఉందని సిబ్బందిని మంత్రి అభినందించారు కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డి ఎస్ పి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం, ఎం పి డి రామక్రిష్ణ, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం రమాదేవి, ఓంకార్, ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణ లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి.

### - మంత్రి ధనసరి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) జూన్19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా. బ్యూరో: జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లిలోని పి ఎం శ్రీ మోడల్ స్కూల్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పాఠశాలలో కొత్తగా కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు త్వరగతిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ లను ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు.ములుగు లాంటి గిరిజన ప్రాంతంలోని విద్యార్దులు చదువులో బాగా రానిస్తూనే పాఠశాల స్థాయి నుండే సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకొని, అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాల విద్యార్దులకు ధీటుగా ఉన్నత స్థానంలో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మంత్రి సీతక్క చొరవతో ఇన్ఫోసిస్ సంస్థ చే కంప్యూటర్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 10 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జయదేవ్, కో ఆర్డినేటర్ అర్షం రాజు, సాంబయ్య, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





రామగుండం జూన్ 19, (నిజం న్యూస్) శారదా నగర్,రామ్ మందిర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి, రూ.రెండు కోట్ల 40 లక్షల వ్యయంతో.. నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ శుక్రవారం రోజున, ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క పేద కుటుంబానికి దృష్టిలో పెట్టుకొని,200 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తున్నారు. గతంలో మాటి,మాటికి కరెంటు కోతలు ఉండేది.కానీ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ కూడా కరెంటు కోతలు లేకపోవడం వల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు.ఈ సబ్‌స్టేషన్లలో..8 మెగావాట్ల సామర్థ్యం గల రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ ప్రాజెక్టు ద్వారా,ప్రాంతీయ ప్రజలకు నిరవధికంగా,ఒత్తిడిలేని విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది.ఇంతకు ముందు 5 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ ద్వారా,విద్యుత్ పంపిణీ జరుగుతుండగా..ఇప్పుడు 8 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుంది.ఇది పరిశ్రమలు,గృహాల విద్యుత్ అవసరాలకు పెద్ద ఎత్తున తోడ్పాటుగా నిలవనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.ఈ సబ్‌స్టేషన్ల ద్వారా,భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం అని తెలిపారఈ కార్యక్రమంలో..విద్యుత్ సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

రామగుండం జూన్ 19, (నిజం న్యూస్) ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ పార్టీ గోదావరి ఖని పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో..ఆల్ ఇండియా కాంగ్రెస్ సిడబ్ల్యుసి మెంబర్ దేశంలో ప్రతిపక్ష నాయకుడిగా,నిరంతరం పోరాటం చేస్తున్న మనందరి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని,కేక్ కట్ చేసిన రామగుండం నియోజవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...కన్యాకుమారి నుండి, కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి,పేద ప్రజలకు కష్టనష్టాలు తెలుసుకొని చదువుకునే,విద్యార్థులు ఏ విధంగా ఆత్రుత పడుతున్నారు



# పోలీసుల అత్యుత్సాహం....



ఏటూరు నాగారం జూన్ 19,(నిజం చెపుతాం) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పథకం అమలులో భాగంగా చేపట్టిన రెవెన్యూసదస్సులో పోలీసులు అత్యుత్సాహంగా ప్రవర్తించారు. ప్రజలు, విలేకర్లపై దురుసుగా ప్రవర్తించారు. వివరాల్లోకి వేళ్తే.. కన్నాయిగూడెం మండల పరిధిలోని బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం భూ భారతిపై రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గ్రామంలోని భూసమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. దరఖాస్తులు ఎక్కువగా రావడంతో పేరు పిలిచిన వారు రావాలని చెప్పడంతో రైతులు కొంతదూరంలో కూర్చున్నారు. దరఖాస్తులు పోలీసుల చేతుల్లోఈ క్రమంలో రెవెన్యూ అఒధికారులకు ఇచ్చిన దరఖాస్తులను కానిస్టేబుళ్లు చేతుల్లోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉండాల్సిన దరఖాస్తులు పోలీసులు తీసుకోవడం ఏమిటని ప్రజలు మండి పడ్డారు. భూముల సమస్యలు పోలీసులు పరిష్కరిస్తారా.. లేక అధికారులు పరిష్కరిస్తారా అంటూ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు సదస్సు విజయవంతానికి కృషి చేయాలి కాని అత్యుత్సాహంగా ప్రవర్తించడంపై వాపోయారు.రెవెన్యూ సదస్సులో ప్రజలు,విలేకర్లపై దురుసు ప్రవర్తన వివరాల సేకరణకు వెళ్లిన విలేకర్లకు..ఇదే క్రమంలో దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న కొంతమంది విలేకర్ల పట్ల ఓ కానిస్టేబుల్ అక్కడికి వచ్చి దురుసుగా ప్రవర్తించారు. మీరు ఎవరు.. బయటికి వెళ్లండి అంటూ బూతులు తిడుతూ బయటికి నెట్టివేశాడు. బయట నిల్చోని జరిగిన సంఘటనపై చర్చించుకుంటే మరో కానిస్టేబుల్తో వచ్చి ఓ విలేకరి చేతులో ఉన్న ఫోన్ లాక్కొని మరో కానిస్టేబుల్కు ఇచ్చి మరోసారి తిట్టసాగాడు. అంతలోనే చుట్టుపక్కల ఉన్న జనం ఎదురుతిరిగారు. అనంతరం 15నిమిషాల తర్వాత ఫోన్ అప్పగించారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్



మహబూబ్ నగర్ మే19, (నిజం చెపుతాం42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విద్య, ఉద్యోగాల్లో కూడా అవకాశాలు కల్పించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశాడు..దేశంలో నడుస్తున్న బీసీ వాదానికి రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకుంటే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని గురువారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఒక్క రోజు నిరహార దీక్ష లో ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని ఆయన డిమాండ్ చేశాడు...మన ఓటు మనకే వేసుకుందాం అనే నినాదంతో ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని, అప్పుడే వార్డ్ మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు అన్ని స్థానాలలో బీసీలు గేలిస్తే భవిష్యత్తు రాజ్యాధికారం మనదే అని అన్నారుఇప్పుడు బీసీ ఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అధికారం లేకుండా చేసే రోజులు వస్తాయి అని అన్నాడు..42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతోనే బీసీలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారని, ఇప్పుడు అమలు చేయకుంటే అధికారం నుంచి దించేది కూడా బీసీలే అని ఆయన హెచ్చరించారు..ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఊరుకుంటే సరిపోదని, బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేవరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని శ్రీనివాస్ సాగర్ కోరారు. ఇచ్చిన హామీ ప్రకారం 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులారా మనకు వేదిక సిద్ధంగా ఉంది, మీరంతా కలిసి రావాలని ఆయన కోరారు ..ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి. శేఖర్, భూత్పూర్ మండల బిసి సమాజ్ కన్వీనర్ ఆంజనేయులు, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు శ్యాంసుందర్ గౌడ్, బుచ్చన్న సాగర్, ఎస్పీ అనిల్ కుమార్, ప్రసాద్, వెంకటన్న గౌడ్, బాలకొండయ్య, సంధ్య శ్రీను, తిరుపతయ్య గౌడ్, రాములు, మేస్త్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా నిర్మూలనకు చర్యలు...

ఏటూరునాగారం జూన్ 19, (నిజం చెపుతాం): అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు డయేరియా ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని,స్వయంగా ఓఆర్ఎస్ను తయారు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ప్రేమలత సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో స్టాప్ డయేరియా క్యాంపెనింగ్ 2025 కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, సెర్ప్ సంఘాలతో అవగాహన కల్పించినట్లు తెలిపారు. జూన్ 16 నుంచి జూలై 31 వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని ఐదేళ్ల లోపు పిల్లలు డయేరియా బారిన పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు సహాయ సహకారాలు అందించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, జింక్ తయారు చేసే విధానం, ఉపయోగించే పద్ధతులను టీచర్లకు వివరించామని తెలిపారు. ఈ వర్షాకాలంలో డయేరియా బారిన పడకుండా ఓఆర్ఎస్, జింక్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. డయేరియా ప్రబలితే సెంటర్ చుట్టూ శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు సుమలత, డీఆర్డీఓ ఏపీడీ చౌహాన్, సూపర్వైజర్లు, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.చట్టప్రకారం దత్తత తీసుకోవాలిసంతానం లేని తల్లిదండ్రులు ఐసీడీఎస్, ఐసీపీఎస్ అధికారులు, సిబ్బందిని సంప్రదించి చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలని సీడీపీఓ ప్రేమలత సూచించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో దత్తత విషయంపై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టబద్ధమైన దత్తత తీసుకోవడం సంతోషకరమన్నారు.




# పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ .






జడ్చర్ల మే 19 (నిజం చెపుతాం) భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తుర్ బసవరాజ్ గౌడ్ , మాతృమూర్తి కీ:శే:సత్తుర్ కమలమ్మ , నిన్న అనారోగ్యంతో మరణించారని విషయం తెలిసిన జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దొరేపల్లీ లక్ష్మీ రవీందర్ , భూత్పూర్ లో వారి ఇంటికి వెళ్ళి మరణించిన కమలమ్మ , పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి చైర్మన్ బసవరాజ్ గౌడ్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య , సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ , మత్స్య శాఖ జిల్లా మాజీ చైర్మన్ సత్యనారాయణ , లక్ష్మీ నారాయణ , శ్యామ్ సుందర్ రెడ్డి, చైతన్య రెడ్డి, గుండు శ్రీశైలం, తదితరులు , పాల్గొన్నారు .

# శ్రీ చైతన్య స్కూల్ లో స్వతగా స్కూల్ వాళ్ళ తయారు చేసిన నోటు పుస్తకాలు ఎక్కువ ధరకు అమ్ముతున్నారని విద్యార్థుల

### - తల్లిదండ్రులు చెప్పడంతో ఏబీపీ వారి ధర్నా

జడ్చర్ల మే19,(నిజం చెపుతాం)ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలు ఆగడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అందిన కాడికి దండుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపే చూడడమే మానేశారు. విద్యార్థి సంఘాల నాయకులు కొందరు ఆయా ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాల పనితీరును పరిశీలిస్తూ వారి నిరసనలను తెలియజేస్తున్నారు. అధికారులు మాత్రం ఈ పని మాది కాదు అన్నట్టు వివరించడంతో జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తమను ఆపేది ఎవరు అనే విధంగా జడ్చర్ల లోని శ్రీ చైతన్య పాఠశాల నిర్వాహకులు యదేచ్ఛంగా నోట్ పుస్తకాలపై పాఠశాల పేరును ప్రింట్ చేసి దర్జాగా విద్యార్థులకు అమ్ముతుండ్రు. పాఠశాలలో విక్రయిస్తే ఆరోపణలు వస్తాయని విషయాన్ని ముందస్తుగా గమనించి, పాఠశాల నిర్వాహకులతోనే మరో ప్రాంతంలో ఓ ఇండ్లను అద్దెకు తీసుకొని ఆ ఇంటిలో నోటు పుస్తకాలను ఉంచి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ చిరునామ ఇస్తూ ప్రింట్ చేసిన నోట్ పుస్తకాలను విక్రయిస్తున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు నోట్ పుస్తకాలు విక్రయిస్తున్న వారి ఇంటి ముందు నిల్చని నిరసన తెలిపారు. నిర్వాహకులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెబుతున్నారని ఏబీవీపీ కార్యకర్తలు తెలియజేశారు. ఆదాయమే పరమ అవధిగా ఆ పాఠశాలలు అడుగులు వేయడం ఎంతవరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అధికారుల చర్యలు నిల్...అసలు మహబూబ్ నగర్ జిల్లా లో విద్యాశాఖ ఉందో లేదో అని అనుమానం వస్తుంది. ప్రైవేట్ పాఠశాలల వైపు కనీసం ఇలా నిర్వహణ జరుగుతుంది అనే చూడడమే మానేశారు. నియమ నిబంధనలు అమలు చేయించే అధికారులే అటువైపు చూడడమే మానేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ఆ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ పనితీరుపై ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి. ఈ విషయాలపై పలుమార్లు విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసినప్పటికీ కూడా ఫోన్ లిఫ్ట్ చేయక విడ్డూరంగా ఉంది. ఉన్నత అధికారులు నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలితమను ఆపేది ఎవరు అనే విధంగా జడ్చర్ల లోని శ్రీ చైతన్య పాఠశాల నిర్వాహకులు యదేచ్ఛంగా నోట్ పుస్తకాలపై పాఠశాల పేరును ప్రింట్ చేసి దర్జాగా విద్యార్థులకు అమ్ముతుండ్రు. పాఠశాలలో విక్రయిస్తే ఆరోపణలు వస్తాయని విషయాన్ని ముందస్తుగా గమనించి, పాఠశాల నిర్వాహకులతోనే మరో ప్రాంతంలో ఓ ఇండ్లను అద్దెకు తీసుకొని ఆ ఇంటిలో నోటు పుస్తకాలను ఉంచి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ చిరునామ ఇస్తూ ప్రింట్ చేసిన నోట్ పుస్తకాలను విక్రయిస్తున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు నోట్ పుస్తకాలు విక్రయిస్తున్న వారి ఇంటి ముందు నిల్చని నిరసన తెలిపారు. నిర్వాహకులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెబుతున్నారని ఏబీవీపీ కార్యకర్తలు తెలియజేశారు. ఆదాయమే పరమ అవధిగా ఆ పాఠశాలలు




అడుగులు వేయడం ఎంతవరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేస్తారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.అసలు మహబూబ్ నగర్ జిల్లా లో విద్యాశాఖ ఉందో లేదో అని అనుమానం వస్తుంది. ప్రైవేట్ పాఠశాలల వైపు కనీసం ఇలా నిర్వహణ జరుగుతుంది అనే చూడడమే మానేశారు. నియమ నిబంధనలు అమలు చేయించే అధికారులే అటువైపు చూడడమే మానేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ఆ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ పనితీరుపై ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి. ఈ విషయాలపై పలుమార్లు విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసినప్పటికీ కూడా ఫోన్ లిఫ్ట్ చేయక విడ్డూరంగా ఉంది. ఉన్నత అధికారులు నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ఐసీటి ట్రైనర్లకు అభినందనలు తెలిపిన అధికారులు



హైదరాబాద్ జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్): మసాబ్ట్యాంక్: బుధవారం రోజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ డిఎస్ఎస్ భవన్లో ఇటీవల కొత్తగా ఎంపికైన ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ ట్రైనర్లు జాయింట్ సెక్రటరీ గీతా మరియు ఓఎస్డి వరలక్ష్మి గారికి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% ఎంపికైన ట్రైనర్లందరికీ నోటిఫికేషన్లో పేర్కొన్నట్టుగా సమాన ఔట్సోర్సింగ్ నియామకాలను చేపడతామని, జీతభత్యాల్లో కూడా డిపిఓ స్థాయి మేరకే చెల్లింపులు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన ట్రైనర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తు సేవల కోసం ప్రోత్సాహం తెలిపారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో..పాల్గొన్న మనాలి ఠాకూర్

రామగుండం జూన్ 19, (నిజం న్యూస్) రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ పాలకుర్తి మండలంలోని, కుక్కల గూడూరు గ్రామంలో..ప్రముఖ బీమన్న స్వామి గుడిలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీమన్న స్వామి కృప ఆశీస్సులతో రైతులందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని,పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను అని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధి, గ్రామ భద్రత,ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి చేస్తారని వారు తెలిపారు.అంతేకాక, గ్రామస్థులతో ముచ్చటించిన మనాలి ఠాకూర్.గ్రామ అభివృద్ధి,ప్రభుత్వ పథకాలు,రాబోయే కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించారు.ప్రజల సందేహాలు,సమస్యలను అర్థం



చేసుకుని,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.. పలువురు గ్రామ పెద్దలు,యువకులు, మహిళా సమూహాలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో సాగిన ఈ మహోత్సవం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది.జన సేవే,మహా సేవ అన్న



సూత్రంతో..ప్రజల్లోకి వెళ్లి ప్రతి ఒక్కరి మనసులో స్థానం సంపాదించుకుంటున్న మనాలి ఠాకూర్ పట్ల, గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# పది పాసైన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెవుతాం)గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ఎంతమంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు వారు ఇప్పుడు ఏంచేస్తున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు.5 మంది అమ్మాయిలు కె.జి.బి.వి లలో చేరారని, ఇంకా 6 మంది అమ్మాయిలు ఉన్నారు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు.అమ్మాయిలను కళాశాలలకు పంపకుండా బాల్య వివాహాలు చేసే ప్రమాదాలు ఉంటాయని, అందువల్ల ఖచ్చితంగా కళాశాలల్లో చేరే విధంగా ప్రధానోపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యలపై కలెక్టర్‌కి వినతి..

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెవుతాం)వనపర్తి జిల్లాలో వినియోగదారులు ఎదుర్కొనేటువంటి సమస్యల పరిష్కారం కోరుతూ విన్నపము,వినియోగదారులు చెల్లించిన ప్రతి రూపాయికి సరియైన ప్రతిఫలం పొందలేకపోతున్నారు, డబ్బులు చెల్లించి సరుకులు కొంటున్నారు, అనేక రకాలైనటువంటి టాక్స్ లను చెల్లిస్తున్నారు, కానీ సరియైన ప్రభుత్వ సేవలు పొందలేకపోతున్నారు, ఆహార పదార్థాలలో అనేక రకాలుగా కల్తీలు విల్లయతాండం చేస్తున్నాయి పాలు, నూనె, నెయ్యి మొదలుకొని విలాస వస్తువులు,అనేకంగా ఉన్నాయి ముఖ్యంగా బండి కోట్లు,మొదలుకొని మిఠాయి షాపులు, హోటళ్లు,రెస్టారెంట్లు, ధాబాలు, నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం నూనె రసాయనాలు, రంగులు, విరివిగా వినియోగిస్తున్నారు, ఫ్రిజ్జులలో నిల్వ ఉంచిన మాంసము, చేపలు, చికెను వాడుతున్నారు, మార్కెట్లో కూరగాయలు, మాంసము, చాపలు పండ్లు, విక్రయించేవారు తూకంలో మోసాలు చేస్తున్నారు, మరియు హాస్పిటల్స్ కి వెళ్తే అనవసరమైన టెస్టులు రాస్తూ వినియోగదారులకు ఆర్థికంగా నష్టం చేకూరుస్తున్నారు, అంతేకాదు డాక్టర్లు జనరిక్ మందులు వ్రాయాలని ప్రభుత్వ ఆదేశాలు మరియు ఈ మధ్యకాలంలోనే సుప్రీం కోర్టు కూడా జనరిక్ మందులు రాయాలని ఆదేశించినప్పటికీ కమిషన్లకు కక్కుర్తి పడి కొంతమంది డాక్టర్లు బ్రాండెడ్ మెడిసిన్స్ రాస్తున్నారు కొన్ని కార్పొరేట్ హాస్పిటల్ తన హాస్పిటల్ లోనే మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకొని అధిక ధరల మందులు మాత్రమే విక్రయిస్తూ ఉన్నారు, మరియు కొంతమంది ఆర్.ఎం.పీ. లు, పీ.ఎం.పీ, డాక్టర్లు వారి పరిధికి మించి ట్రీట్మెంట్ చేస్తున్నారు అనేకమంది అమాయక వినియోగదారులు ఎంతగానో నష్టపోతున్నారు, మరియు పిల్లల విద్య విషయానికి వస్తే ప్రైవేట్ పాఠశాలలు చట్ట విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాలు బూట్లు, బ్యాగులు, డ్రెస్సులు, కొనిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి, ఇట్టి విషయంలో జిల్లా పాలన అధికారులైన తమరు పూర్తిస్థాయి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,జిల్లా విద్య శాఖ అధికారిగారిని నిరంతరం తనిఖీలు కొనసాగే విధంగా మరియు తూనీకల కొలతల అధికారి గారిని పూర్తిస్థాయిలో నిరంతరం తనిఖీలు కొనసాగేలాగా చూడాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ లో నాసిరకం డాక్టర్లను నియంత్రించాలని బోకస్ హాస్పిటల్స్ ను మరియు మెడికల్ షాపులను నిరంతరం చెక్ చేసి ఎప్పటికప్పుడు నివేదికలను పత్రికా ప్రకటనల ద్వారా వినియోగదారులకు తెలియపరచడం వల్ల వినియోగదారులకు మేలు చేకూర్చిన వారవుదురు కావున పూర్తిస్థాయి అధికారులను నియమించి సమస్యల పరిష్కార%శీ% చేయగలరని ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్, జాయింట్ సెక్రెటరీ శివప్రసాద్,దయాకర్ పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన వాకిటి శ్రీధర్, ప్రేమ్ నాథ్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెవుతాం) గోపాలపేట మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు గౌస్ నూతన గృహప్రవేశానికి బుద్దారంలోని తన నివాసంలో హాజరైన వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , వనపర్తి జిల్లా బీఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,వారి వెంట బిళ్ళకంటి రాజు,యస్.శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ అర్రు శ్రీదేవి విష్ణు,మన్సూర్, మహేష్,వంశీ,రాహుల్,సుబ్బు,ఏషమోని శేఖర్, లచ్చ గౌడ్,నందిమల్ల యాదయ్య,పానుగంటి రాము, కుర్వ లక్ష్మయ్య, బొగ్గు కుర్మయ్య, అమర్నాథ్,మల్లెల రాజు తదితరులు ఉన్నారు..

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్19 (నిజం చెవుతాం)పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు మన ప్రియతమ నాయకులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆదిత్య టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ అందరు కలిసి కేక్ కట్ చేసి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అభిమానులకు కేకు తినిపించి పార్టీ నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకొని రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ మత్స్యకార వికలాంగుల ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ ఐ ఎన్ టి యు సి వర్క్స్ బోర్డ్ సభ్యులు అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సియం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం




**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెవుతాం)సియం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కనుమరుగు చేసే ప్రయత్నం చేశారని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించడం తో పాటు ఐదు లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈరోజు 78 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశామని, వాటి విలువ 72 లక్షలు ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, ఓబిసి ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు, ప్రశాంత్, అంజద్, మోసిన్, రషేద్, నాయకులు లీడర్ రఘు, చర్ల శ్రీనివాసులు, మోయిజ్, అశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.%ఖీ

# చట్టసభల్లో సమన్యాయం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్19 (నిజం చెవుతాం)అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ వలననే సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బర్త్ డే కేక్ ను కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదేశానుసారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయించి బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో చట్టం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇప్పటివరకు రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో పొందుపరచలేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, గంజి ఆంజనేయులు, నాయకులు ఫయాజ్ ,అజ్మత్ అలి, అవేజ్, నవనీత, ఎస్సీ , ఎస్టీ, ముదిరాజ్,గౌడ, యాదవ కుల సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెవుతాం)గురువారం కొత్తకోట మండలం వడ్డే వాట గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు.రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, సాయంత్రం వరకు ఇక్కడే ఉంటారు కాబట్టి గ్రామ ప్రజలు తమ భూ సమస్యలను నిర్ణిత ప్రొఫార్మాలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. పేర్లలో తప్పుల సవరణ వంటివి వెంటనే పరిష్కారం అవుతాయని, మ్యుటేషన్, సక్సెషన్, సాదా బైనామా, ఆర్.ఎస్.ఆర్ వంటివి నోటీస్ లు జారీ చేసి పరిశీలన అనంతరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం వడ్డే వాట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. కంసలి పార్వతమ్మ భర్త కంసాలి సాంతన్న ఇంటిని సందర్శించిన కలెక్టర్ ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగారు.ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తుంది రోజులు బాగాలేవు అందువల్ల ప్రారంభించలేదని పార్వతమ్మ సమాధానం ఇచ్చింది.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, త్వరగా ప్రారంభిస్తే బేస్మెంట్ పూర్తి కాగానే అందరితో పాటు మొదటి విడత లక్ష రూపాయలు ఖాతాలో జమ అవుతాయన్నారు. నిర్మాణం అయ్యే నాటికి విడతల వారిగా డబ్బులు ఖాతాలో జమ అయిపోతాయన్నారు. ఆషాఢం అని రోజులు బాగా లేవని మూఢ నమ్మకాలతో కాలాయపన చేయవద్దని, గడువు లోపల ఇంటి నిర్మాణం ప్రారంభించకుంటే మంజూరు అయిన ఇళ్లు సైతం రద్దు అవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని మూఢ నమ్మకాలతో కాలరాసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొత్తం 23 ఇళ్ళు మంజూరు కాగా మూఢ నమ్మకాలతో చాలా మంది నిర్మాణం ప్రారంభించ లేదు. గ్రామంలో మిగిలిన వారి ఇంటిని కూడా కలెక్టర్ స్వయంగా వెళ్లి త్వరగా ముగ్గులు పోసి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు.తహసిల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలనిబాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు



– బాపట్ల (నిజం చెపుతా )అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి,ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగ సాధన ప్రతి ఒక్కరికి తప్పనిసరి,– యోగతోనే సంపూర్ణ ఆరోగ్య,యోగ సాధనతో శరీర దృఢత్వతో పాటు మానసిక ఆనందాన్నిహొహొపొందవచ్చు,యోగ పూర్వీకులు మనకు ఇచ్చినహొస్తిహొంపద అన్నారు. ఈ నెల 21అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం సూర్యలంక బీచ్ ఆవరణలో ది.21/06/2025 అనగా శనివారం ఉదయం గం.6:00.లకు 10వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ప్రజలు హాజరు కావాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెపుతాం)గురువారం కొత్తకోట మండలంలోని వడ్డే వాట గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్ అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. కంసలి పార్వతమ్మ భర్త కంసాలి సాంతన్న ఇంటిని సందర్శించిన కలెక్టర్ ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగారు.ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తుంది రోజులు బాగాలేవు అందువల్ల ప్రారంభించలేదని పార్వతమ్మ సమాధానం ఇచ్చింది.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, త్వరగా ప్రారంభిస్తే బేస్మెంట్ పూర్తి కాగానే అందరితో పాటు మొదటి విడత లక్ష రూపాయలు ఖాతాలో జమ అవుతాయన్నారు. నిర్మాణం అయ్యే నాటికి విడతల వారిగా డబ్బులు ఖాతాలో జమ అయిపోతాయన్నారు. ఆషాఢం అని రోజులు బాగా లేవని మూఢ నమ్మకాలతో కాలాయపన చేయవద్దని, గడువు లోపల ఇంటి నిర్మాణం ప్రారంభించకుంటే మంజూరు అయిన ఇళ్లు సైతం రద్దు అవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని మూఢ నమ్మకాలతో కాలరాసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొత్తం 23 ఇళ్ళు మంజూరు కాగా మూఢ నమ్మకాలతో చాలా మంది నిర్మాణం ప్రారంభించ లేదు. గ్రామంలో మిగిలిన వారి ఇంటిని కూడా కలెక్టర్ స్వయంగా వెళ్లి త్వరగా ముగ్గులు పోసి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు.అనంతరం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసారు.డి. పద్మమ్మ భర్త నాగేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గురువారం ముగ్గు పోసి భూమి పూజ పెట్టుకున్నారు. కలెక్టర్, తహసీల్దార్ స్వయంగా వెళ్లి భూమి పూజ చేసి పంచాయతీ సెక్రెటరీ ద్వారా జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్ లో





ఆప్లోడ్ చేయించారు.వెల్టూరు గ్రామ పంచాయతీ భవనంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ వెల్టూరు గ్రామానికి 34 ఇళ్ళు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు అందరూ త్వరగా ముగ్గులు పోసుకొని నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి ఉపాధ్యాయుల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ లో స్ఫూర్తిదాయకంగా యోగా కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూలై 19..నిజం చెపుతాం న్యూస్...యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 1000 మంది విద్యార్థులతో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... యోగా ప్రక్రియ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా జరగనున్న యోగాంధ్ర స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పట్టణానికి చెందిన యోగా గురువు తొగరు మూర్తి ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు.తొగరు మూర్తి మాట్లాడుతూ..... విద్యార్థి దశ నుంచి యోగా పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ప్రాచీన కళలను కాపాడుకుందాం...

**- రంగస్థల కళలు మన వారసత్వ సంపద**
**- కళాకారులను ఘనంగా సన్మానించిన ఎస్పీ**
**- కళా బృందానికి విరాళాన్ని అందజేసిన ఎస్పీ**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 19 (నిజం చెపుతాం)మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలైన ప్రాచీన రంగస్థల కళలను బ్రతికించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారుగురువారం తెల్లవారు ఝామున శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో గత మూడు రోజులుగా ప్రదర్శిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర(జీవ సమాధి ఘట్టం)చివరి రోజు నాటక ప్రదర్శనకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల అద్భుతమైన నాటక ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కళలు మానసిక ఆనందాన్ని ఇవ్వడమే గాక గొప్ప సంస్కారాన్ని ప్రబోధిస్తాయని చెప్పారు.





సినిమాలు,టీవీలు,సెల్ ఫోన్లు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంపొంది ఎంత కాలక్షేపాన్ని అందించినా నాటక రంగం యొక్క గొప్పదనం దానిదేనని వివరించారు.గ్రామాలలో నాటక కళ ఆదరింపబడుతూ ఉందంటే అది పల్లె ప్రజల ఔదార్యానికి నిదర్శనమని కొనియాడారు.దీని వల్ల ప్రతి ఒక్కరిలో చక్కటి అనుబంధం పెంపొందుతుందని అన్నారు. భావితరానికి రంగస్థల కళలను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీపై ఉందని ఆయన సూచించారు. చిన్ననాడు తాను చూసిన నాటకాలను ఎస్పీ గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ నాటకంలో పాల్గొన్న పాత్రధారుల అభినయాన్ని ప్రశంసిస్తూ శాలువా పూలమాలలతో సన్మానించారు.అంతేగాక నాటక సమాజం వారికి జిల్లా ఎస్పీ గారు ఐదు వేల రూపాయల నగదు విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు, కళాబృందం వారు ఎస్పీ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై, రామకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, కళాకారులు,ఇతర గ్రామాల నుండి వచ్చిన కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది




**- ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్.**

కాకినాడ, జూన్ 19 (నిజం ప్రతినిధి): గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక ,మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాడ పిడి ఏ .చైత్రవర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వ%శీ% అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు.ఈ రోజు యోగ జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియం వద రూరల్ ఎంపీడీవో , ఆయుష్ శాఖ అధికారులు , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- 3 వేల మందితో జిల్లా స్థాయి కార్యక్రమం.**
**- యోగాంధ్ర కార్యక్రమానికి 10.38 లక్షల మంది రిజిస్ట్రేషన్.**
**- జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలి.**
**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ జూన్ 19 (నిజం ప్రతినిధి):ఈ నెల 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన తో కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాలు, మున్సిపాలిటీలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశంలో నిర్ణయించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, జిల్లాలో ఏర్పాట్లు, యోగా ట్రైనర్స్ కు, యోగా




కార్యక్రమంలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పంపిణీ, ఫేజ్–3 యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ దేశ ప్రధాని పాల్గొంటున్నారన్నారుజిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ పట్టణం నూకలమ్మ గుడి దగ్గర నుంచి మూడు లైట్లు జంక్షన్, దేవాదాయశాఖ కార్యాలయం వరకు 3 వేల మందితో నిర్వహించడం జరుగుతుందని అందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా 21న జిల్లా అంతటా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాపంగా వార్డు/ గ్రామ సచివాలయాలు పరిధిలో గుర్తించిన వేదికలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, సాధారణ ప్రజలను భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి సుమారు10.38 లక్షల మంది పేర్లను నమోదు చేసుకున్నారన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లుకు, పాల్గొన్నావారికి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్, పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి మిగిలిన చివరి రెండు రోజులు సంబంధిత అధికారులు అందరు అప్రమత్తమత్తతో వ్యవహారించి విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయుష్ వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు....

బాపట్ల (నిజం చెపుతాం )పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సాంబశివరావు ఆహ్వానం మేరకు,పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నల్ల బర్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని మేళతాళాలతో, అంగరంగ వైభవంగా ఆహ్వానించిన పర్చూరు నియోజకవర్గ కార్యకర్తలు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని, ప్రభుత్వమే మొదటిసారిగా కొనుగోలు చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల తెలుగు మహిళా టీం... బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ మాట్లాడుతూ రైతుల కష్టాలను చూసి చలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంమే రైతులకు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని చెప్పిన మాట ప్రకారం ప్రారంభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావిపాటి సంధ్య, కూచిపూడి ఝాన్సీ రాణి, ఉషారాణి, కూటమి నాయకులు, ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, వేలాదిగా రైతులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# విశ్వవిద్యాలయాలపై దాడులు

విశ్వవిద్యాలయాలు మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు గత మూడు దశాబ్దాలుగా ఒకదాని తర్వాత ఒకటిగా, ఒకదానిని మించిన స్థాయిలో మరొకటిగా సవాళ్లను ఎదుర్కొంటూ వస్తున్నాయి. అమెరికాలో 2025 జనవరిలో ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి ఈ సవాళ్లు తలెత్తడం మొదలైంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో విశ్వవిద్యాలయాలు తీవ్ర సవాళ్లను చవిచూస్తున్నాయి. విశ్వవిద్యాయాల నుండి సమాజం ఏం ఆశించాలి అన్న దృక్పథంలో వస్తున్న మార్పులే ఈ సవాళ్లకు దారితీశాయి.ట్రంప్ అధికార యంత్రాంగం హార్వర్డ్ యూనివర్శిటీకి ఏటా ఇచ్చే 3.2 బిలియన్ డాలర్ల విలువ చేసే గ్రాంట్లు, కాంట్రాక్టులు స్తంభింపచేసింది. అలాగే కొన్ని దశాబ్దాలుగా ఆ విశ్వవిద్యాలయానికి ఇస్తూ వచ్చిన పన్ను మినహాయింపులను ఉపసంహరించింది. తద్వారా హార్వర్డ్ విశ్వవిద్యాలయం మరికొన్ని మిలియన్ డ్లాలర్లను ప్రభుత్వానికి ఎదురు చెల్లించాల్సి వస్తుంది. 'రాజకీయంగా భిన్నాభిప్రాయాలకు నెలవుగా ఉండడమే విశ్వవిద్యాలయాల ఉనికికి ముప్పు తెచ్చిపెడుతుంది' అని హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అలన్ ఎం.గార్బర్ వివరించారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించడం దగ్గర నుండి ప్రాంగణాల్లో వివిధ రాజకీయ అంశాలపై జరిగే విద్యార్థి నిరసన ప్రదర్శనలు, ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్, డి.ఇ.ఐ (వైవిధ్యం, సమానత్వం, సమ్మిళితం) పాలసీ అమలు చేయడం వరకు ప్రస్తుతం అనుసరిస్తున్న విధివిధానాలను తమ ఆదేశాల మేరకు సవరించాలని ట్రంప్ అధికార యంత్రాంగం విశ్వవిద్యాలయాల మీద ఒత్తిడి తీసుకు వస్తున్నది. హార్వర్డ్ యూనివర్శిటీతో మొదలై కొలంబియా తదితర విశ్వవిద్యాలయాల మీద ట్రంప్ ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తున్నది.ఇక మన దేశం విషయానికి వస్తే ఉన్నత విద్యపై విశ్వవిద్యాలయాల నియంత్రణ క్రమంగా విద్యావేత్తల చేతుల్లోంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌ల చేతుల్లోకి జారిపోయింది. బోధన, పరిశోధనా రంగాల్లో సవాళ్లు నానాటికీ పెరుగుతూ వస్తున్నాయి. విశ్వవిద్యాలయాలు ప్రొఫెసర్లకు బాసటగా నిలబడటంలో విఫలమవుతున్నాయి. ప్రతిష్టాత్మక అశోకా ప్రైవేటు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అరెస్టు సందర్భంగా ఆ ఉదంతంతో తమకు ప్రమేయం లేదని యాజమాన్యం చేతులు దులిపేసుకోవడం ఇందుకు తాజా ఉదాహరణ. విశ్వవిద్యాలయాలు సామాజికంగా నిర్వర్తించాల్సిన పాత్ర విషయంలో మారుతున్న ప్రభుత్వ దృక్పథాలు, ప్రాధాన్యతలే ఇలాంటి విపరీతాలకు దారి తీస్తున్నాయి.స్వాభావిక ఉద్రిక్తతలుసమాజంలో విశ్వవిద్యాలయాలు పోషించాల్సిన పాత్ర విషయంతో స్వాభావికమైన ఉద్రిక్తతలు నెలకొని ఉంటాయి. విశ్వవిద్యాలయాలు ఒకవైపు సమాజంలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారానికి తగిన జ్ఞానాన్ని ఉత్పత్తి చెయ్యాలిసృజనాత్మక పాత్రకు పూర్తి న్యాయం చెయ్యాలంటే విద్యా వ్యవస్థకు స్వయంప్రతిపత్తి ఉండాలి. సృజనాత్మక ఆలోచనలే సమాజాన్ని ముందుకు నడిపిస్తాయి. వాస్తవం ఏంటంటే పాలక వర్గాలు సదా సృజనాత్మక అవసరం గురించి జపిస్తూ ఆచరణలో సృజనాత్మకతను డొల్ల చేసేస్తున్నాయి. విద్యా రంగానికి స్వయంప్రతిపత్తి కల్పించడం ద్వారా సమాజంలో ఎదురవుతున్న సవాళ్ళకు, సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వేషించడం సాధ్యపడుతుంది. సమాజంలో మార్పులు ఎంత వేగంగా చోటు చేసుకుంటున్నాయంటే పలానా మార్పు వచ్చిందని గుర్తించేలోగా దాన్ని పరిష్కరించడానికి సమయం మించిపోతోంది.విద్యా రంగానికి స్వయం ప్రతిపత్తి కల్పించడం అంటే సమాజంలో నెలకొన్న సంప్రదాయ భావజాలాన్ని సవాలు చేసే నవీన జ్ఞానాన్ని సముపార్జించడానికి అవకాశం కల్పించడమే. విశ్వవిద్యాలయాల్లో సర్వసాధారణంగా నెలకొని ఉండే స్వేచ్ఛాపూరిత వాతావరణం మహలనోబిస్‌ను ఒక మేధావిగా మలిచింది. సూటిగా చెప్పుకోవాలంటే విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న స్వేచ్ఛాపూరిత వాతావరణం సమాజానికి నూతన అన్వేషణలను అందించే జ్ఞాన గనులను సృష్టిస్తుంది.అందుకే విశ్వవిద్యాలయాలకు సంపూర్ణ స్వయంప్రతిపత్తి వుండాలి. స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా, నూతన విజ్ఞాన కల్పనకు పరిపూర్ణ అవకాశాలు కల్పించేలా విశ్వవిద్యాలయాల్లో పై నుండి కింది స్థాయి వరకూ అలాంటి స్వయంప్రతిపత్తి కల్పించాలి.అపుడే బోధకులు తమ తమ రంగాలలో మరిన్ని బోధనా మెళకువలు, మెరుగైన పరిశోధనలకుగల మార్గాలను అన్వేషించగలుగుతారు. తద్వారా సంప్రదాయ నియంత్రణలను అధిగమించి మరింత వాస్తవిక పరిజ్ఞానాన్ని పెంపొందించగలుగుతారు. సంప్రదాయ ఆలోచనలను, భావజాలాన్ని ప్రశ్నించే స్వభావం విద్యా వ్యవస్థలో అంతర్భాగంగా సాగాలి. దీనిమూలంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం చోటు చేసుకోవచ్చునేమోకానీ తీసుకునే నిర్ణయాలు మాత్రం పటుత్వంతో కూడి వుంటాయి. విశ్వవిద్యాలయాలను నడిపించే అధికార యంత్రాంగానికి ఈ స్పృహ వుండాలి. సంస్థను ప్రజాస్వామికంగా నడిపించడానికి సిద్ధపడాలి. అసమ్మతిని, భిన్నాభిప్రాయాలను సహజ స్వభావంగా గుర్తించాలే తప్ప దుర్బుద్ధి పేరిట అణిచివేతకు పాల్పడకూడదు. అందుకే బ్యూరోక్రాట్లు కానీ బ్యూరోక్రాట్లుగా వ్యవహరించే విద్యావేత్తలు కానీ విశ్వవిద్యాలయాలను నిర్వహించేందుకు ఎంతమాత్రం అర్హులు కారని మనం అర్థం చేసుకోవచ్చు.సంప్రదాయ భావజాలాన్ని సవాలు చేసే స్వభావం విశ్వవిద్యాలయాల సహజగుణంగా ఉంటుంది. యూనివర్సిటీలు ఎలా నడవాలి అన్న పాలక వర్గాల ఆలోచనలకు, విశ్వవిద్యాలయాల్లో నెలకొని ఉండే సహజ స్వభావానికి మధ్యన ఉద్రికత్తతలు నెలకొనడం సర్వసాధారణ పరిణామమే. విశ్వవిద్యాయాల కులపతులు ఈ ఉద్రిక్తతలను సంభాళించగల సంభాషణా చతురత కలిగి ఉండాలి. బ్యూరోక్రటిక్ ఆలోచనలతో ఈ సమస్యను ఎంత మాత్రం పరిష్కరించలేరు.

# సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ..

**- ఆరోగ్య భద్రత కలిగిన సమాజం దిశగా ముందడుగు..**

**- జిజిహెచ్ సూపరింటేండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి....**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 19:-ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిజి హెచ్ (ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి) ప్రాంగణంలో భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆర్.ఎమ్.సి. (రంగారాయ మెడికల్ కాలేజ్) పెథాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాజ్యలక్ష్మి నేతృత్వంలో, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు, నర్సులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందితో కూడిన బృందం నగరంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలలో సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన పెంచే నినాదాలతో ముందుకెళ్లారు. అలాగే, ఆసుపత్రిలో రోగుల కోసం ప్రత్యేక అవగాహన నిర్వహించారు.సికిల్ సెల్ వ్యాధి విశిష్టత మరియు తీవ్రత...సికిల్ సెల్ అనేది జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి. ఇందులో రక్తహీనత (అనీమియా), తీవ్రమైన నొప్పులు, అవయవాల పనితీరు ప్రభావితమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చిన్ననాటి నుంచి దీని లక్షణాలు కనిపించవచ్చుని సమయానికి గుర్తించి, క్రమంగా చికిత్స అందితే అనేక సమస్యల నుంచి తప్పించుకోవచ్చున్నారు.డాక్టర్ ఎస్. లావణ్య కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "సికిల్ సెల్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధలు ఎదురవుతాయన్నారు. రక్త పరీక్షలు, స్క్రీనింగ్ టెస్ట్ లు ద్వారా తొందరగా గుర్తించి, సరైన చికిత్సతో బాధితులకు ఆరోగ్యవంతమైన జీవితం అందించవచ్చున్నారు.ఇందుకు అనుగుణంగా జిజి హెచ్ లో అన్ని రకాల రక్తపరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.2047 నాటికి దేశాన్ని సికిల్ సెల్ ఫ్రీ ఇండియాగా మార్చడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా వెల్లడించారు.రంగరాయ మెడికల్ కళాశాల పెథా లాజీ విభాగాది పతి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ %-% సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం వల్ల చికిత్స ఆలస్యమవుతోందని, దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే సామూహిక అవగాహన కార్యక్రమాలే మార్గం" అన్నారు.ఇంటిగ్రేటెడ్ కంప్రెహెన్సివ్ హీమోగ్లోబినోపతి సర్వీసెస్ ద్వారా జిజిలో మూడు రకాల రక్త పరీక్షలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయాన్నారు.డిప్యూటీ సూపరింటేండెంట్, ఆర్థో పెడిక్ విభాగా ది పతి డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలలో ఆరోగ్యంపై చైతన్యం పెరగాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తన కుటుంబంలో, సమాజంలో సికిల్ సెల్ వ్యాధిపై ఓ నాలుగు మాటలు చెప్పగలిగితే, దీని నివారణ దిశగా గొప్ప ముందడుగు అవుతుందన్నారు అవగాహన పెరిగి, ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే %-% ఒక ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి ఇది దోహదం చేస్తుందన్నదని తెలిపారు. సాధారణ పరిస్థితిలో మేనరికం, దగ్గర సంబంధాల నేపథ్యంలో జరిగే వివాహాలు కారణం గా పుట్టబోయే సంతానంలో ఈ వ్యాధి సంక్రమణ జరుగుతుందని దాని ద్వారా కీళ్ళ, ఎముకలు రుగ్మతల భారీన పడుతున్నారని తెలిపారు.గైనిక్ హెచ్ వో డి అనురాగ మయి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే పరీక్షలు నిర్వహించడం., అవగాహన కల్పన %-% ప్రజల్లో వ్యాధి మీద సమాచారాన్ని పెంచడం.,జెనెటిక్ కౌన్సెలింగ్ %-% వంశపారంపర్యంగా వ్యాపించే వ్యాధుల గురించి వివరణ ఇచ్చి, వివాహాల సమయంలో జాగ్రత్తలు చెప్పడం.,అవసరమైన మందులు, బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సౌకర్యాలు ఇవ్వడం. నవజాత శిశువుల స్క్రీనింగ్ %-% చిన్నప్పుడే గుర్తించి, త్వరితంగా చికిత్స మొదలుపెట్టడం ద్వారా నేడు సికిల్ సెల్ వ్యాధి నివారణ సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, పెడియా ట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాన్ విల్ సన్, పెథాలజీ అసిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ బ్యూలా, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ రాజేశ్వరి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శారద,డాక్టర్ శ్రీహరి బాబు,ఐసి హెచ్ ఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కుశ రాజు, నర్సింగ్ గ్రేడ్-1 సూపరింటేండెంట్ ఎన్. సంధ్యారాణి, జిజి హెచ్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆశా దేవీ, ప్యాకల్టీ గంగా భవాని తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమే - కేంద్ర కార్మిక సంఘాలు

**- నిరుద్యోగం, అకాల మరణాలు పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా ?**

**- కార్మికులందరికి 26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 19 : -రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ,రాష్ట్ర అసెంబ్లీలో పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, 139 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 10 గంటల పనివిధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరం 12 లక్షల 50వేల మంది కార్మికుల ఉద్యోగాలు పోయి నిరుద్యోగం రాష్ట్రంలో తాండవిస్తుందని హెచ్చరించారు. ఇందుకు వ్యతిరేకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులందరూ కార్మికులతో కలిసి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దపడాలని పిలుపునిచ్చారు. మహిళలకు పగటిపూటే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం, శ్రామిక మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించడాన్నీ మనుకోవాలన్నారు. అనేక శాస్త్రీయ పరిశోధనలు అధిక పనిగంటలు కార్మికుల పాలిట యమపాశాలని ఘోషిస్తున్నా చంద్రబాబు చెవికి ఎక్కడంలేదని, పారిశ్రామిక మిత్రుల ప్రయోజనాలే కూటమి పెద్దలకు ముఖ్యమని విమర్శించారు. గత 15 సంవత్సరాల నుండి రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించలేదని, తక్షణం సలహా మండలిని నియమించి ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని 26 వేలు నిర్ణయించి రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు నిలుపుదల చేయకపోతే కార్మిక ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి నేతలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టీ.రాజా, అజయ్ కుమార్, నక్కా గంగాధర్, నాగేశ్వరరావు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రఘువులు, గోపాలకృష్ణ, రాము, ఏఐటీయూసీ నాయకులు %ఖ.ఎ%. రామయ్య, బంగారు రాజేష్, సత్యనారాయణ, %ఎ%.సత్యనారాయణ, ఎఐసీసీటీయూ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, ఐఎన్టీయుసి నాయకులు బషీర్, వి.సాయి, వి.రమణ, సుదీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధి పట్ల అవగాహన సదస్సు...

**- డా. చప్పిడి**




కాకినాడ, జూన్ 19 (నిజం ప్రతినిధి):కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెల్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు . క్లబ్ గవర్నర్ ఆలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు మరియు నొప్పులు మరియు అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డి సి టి అలై కిరణ్ కుమార్ , డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సి హెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.